వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 25, మే 2025 16 పేజీలు



## ఉత్తర తెలంగాణకు వైద్యరంగంలో ఎంజీఎం

# తల్లి లాంటిది..

- ఆసుపత్రి అభివృద్ధి, పరిశుభ్రత మన బాధ్యత,కర్తవ్యం..
- వైద్య సిబ్బంది, వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని..
- తీరుమారకపోతే బదిలీపై వెళ్ళండి, పేద ప్రజలకు సేవ చేయడం బాధ్యతగా ఉండాలి..
- ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉంది..

ఎంజీఎం/వరంగల్ ప్రభాతవార్త : ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన సేవలు అందిచే తల్లి లాంటిది ఎంజీఎం ఆసుపత్రి అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. శనివారం రోజున శాసన మండలి సభ్యులు బస్వరాజు సారయ్య,రీగేదీతి చైర్మన్ ఇనగల వెంకట్రామ్ రెడ్డితో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు చేశారు.

## గ్రామపాలన అధికారి పరీక్షలు

# పకడ్బందీగా నిర్వహించాలి





సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తోకలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు

2 లో..



## పుష్కరాలలో పుణ్య స్నానం ఎంతో


# పుణ్యం..



- కాళేశ్వర ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు..
- పెరుగుతున్న భక్తుల రద్దీ..
- వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి..
- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు..

కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు శనివారం కాళేశ్వర ముక్తీశ్వరస్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు.

కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్త



## ఉత్తర తెలంగాణకు వైద్యరంగంలో ఎంజీఎం

# తల్లి లాంటిది..

### వైద్య సిబ్బంది, వైద్యుల పట్ల అసహనం వ్యక్తం చేసిన ఎమ్మెల్యే నాయిని..





ఎంజీఎం/వరంగల్ ప్రభాతవార్త : ఉత్తర తెలంగాణ జిల్లాల ప్రజలకు వైద్య రంగంలో మెరుగైన సేవలు అందిచే తల్లి లాంటిది ఎంజీఎం ఆసుపత్రి అని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు శ్రీ నాయిని రాజేందర్ రెడ్డి గారు అన్నారు.శనివారం రోజున శాసన మండలి సభ్యులు శ్రీ బస్వరాజు సారయ్య,రీగీదీతి చైర్మన్ శ్రీ ఇనగల వెంకట్రామ్ రెడ్డి గార్లతో కలిసి ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీలు చేశారు.ఆసుపత్రి ఎమర్జెన్సీ వార్డుల్లో మొదట గా పర్యటించారు అత్యవసర విభాగంలో చికిత్స పొందుతున్న రోగులతో మాట్లాడారు.అత్యవసర సేవ విభాగంలో ఉన్న ఎక్స్ రే,ల్యాబ్, ఆక్సిజన్ స్టోర్,సిటీ స్కాన్ ,అల్ట్రాసౌండ్ స్కానింగ్ లను పరిశీలించారు. రోగులకు అందిస్తున్న భోజనం మరియు బోజన శాల (డైట్) పరిశీలించారు. పురుషుల,మహిళల వార్డ్ లను,ఫార్మసీ స్టోర్,చిన్నపిల్లల అత్యవసర విభాగ కేంద్రాన్ని సందర్శించారు.ఆసుపత్రిలో పలు వార్డులలో అపరిశుభ్రంగా ఉండటం,వైద్యులు మరియు సిబ్బంది అందుబాటులో లేకపో వడం, రిజిస్టర్ లను సరిగా ఉంచుకోకపోవడం పట్ల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆయా వార్డుల ఇంచార్జ్ లపై అసహనం వ్యక్తంచేశారు.పేద, మధ్య తరగతి ప్రజలకు గుండె లాంటి ఆసుపత్రిని బాధ్యతాయుతంగా ఉంచక పోవడం చాలా బాధాకరమని అన్నారు.ప్రతి ఒక్క సిబ్బంది,వైద్యులు, అధికా రులు నైతిక బాధ్యతగా వ్యవహరించి ఆసుపత్రి పట్ల ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ప్రజలకు సేవ విషయంలో,ఆసుపత్రి నిర్వహణ పట్ల అభద్రతా భావం కలిగిన వారిని వెంటనే విధులనుంచి తప్పించాలని, పని చేయలేని పక్షంలో స్వచ్ఛందంగా బదిలీలపై వెళ్లొచ్చు అని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఎంజీఎం ఆసుపత్రి సూపరింటెండెంట్ ,ఆర్ఎంఓ,వైద్యులు ఉన్నారు.



## గ్రామపాలన అధికారి పరీక్షలు పకడ్బందీగా నిర్వహించాలి

### -సీసీఎల్ఏ కమిషనర్ నవీన్‌మిట్టల్

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. శనివారం సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ హైదరాబాద్ నుంచి గ్రామ పాలన అధికారి పరీక్షల నిర్వహణపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సమావేశంలో సమీకృత జిల్లా కలెక్టరేట్ నుంచి అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్ తోకలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పాల్గొన్నారు ఈ సందర్భంగా సిసిఎల్ఏ కమిషనర్ నవీన్ మిట్టల్ మాట్లాడుతూ, ఈనెల 25న ఆదివారం ఉదయం 10.30గంటల నుంచి మధ్యాహ్నం 1.30వరకు జరిగే గ్రామ పాలన అధికారి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని, జిల్లాలో నోడల్ అధికారి ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అన్నారు.పరీక్ష కేంద్రాలకు ఉదయం 8గంటల వరకు జవాబు పత్రాలను, 9.20గంటల వరకు ప్రశ్నా పత్రాలను తరలించాలని అన్నారు. పరీక్షలు ముగిసిన తర్వాత జవాబు పత్రాలను సరిగ్గా సీల్ చేసి జేఎన్టియూహెచ్ కు అందించాలని, ఉపయోగించని జవాబు పత్రాలను కూడా తప్పనిసరిగా పరీక్ష కేంద్రాల నుంచి సేకరించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల వద్ద సీటింగ్ అరేంజ్మెంట్స్ పక్కాగా ఉండాలని, అభ్యర్థులకు అవసరమైన త్రాగునీరు, నిరంతరాయంగా విద్యుత్ సరఫరా వంటి సదుపాయాలు కల్పించాలని అన్నారు .పరీక్షా కేంద్రాల వద్ద అవసరమైన మేర ఇన్విజిలేటర్ నియమించాలని,అభ్యర్థులు ఏ విధమైన ఎలక్ట్రానిక్ వాచీలు తీసుకురావద్దని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఫస్ట్ ఎయిడ్ కిట్, ఓఆర్ఎస్ ప్యాకెట్ల తో మెడికల్ టీం ఏర్పాటు చేయాలని, పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య నిర్వహణ చర్యలు తీసుకోవాలని, పరీక్ష కేంద్రాల రూట్‌లలో బస్సు నడపాలని అన్నారు. పరీక్షా కేంద్రాల చుట్టూ పక్కల జిరాక్స్ షాపులు మూసి వేయాలని, 144 సెక్షన్ అమలు చేయాలని అన్నారు. అనంతరం కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్షించారు. ప్రభుత్వ నియమ నిబంధనలకు అనుగుణంగా గ్రామపాలన అధికారి పరీక్షను నిర్వహించాలన్నారు.ఉదయం 8గంటలకల్లా పరీక్ష పేపర్‌లు కేంద్రానికి చేరుకోవాలన్నారు. స్టాఫ్‌కి గాని ఎవ్వరికీ మొబైల్ అనుమతి లేదన్నారు. 10.30గంటలకు ఖచ్చితంగా పరీక్ష మొదలు కావాలన్నారు. పరీక్ష అనంతరం పేపర్‌లను అందరి నుంచి ఒకేసారి తీసుకోవాలన్నారు. ఈ వీడియోకాన్ఫరెన్స్‌లో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుహాసిని, కలెక్టరేట్ ఏవో మన్సుర్ తదితరులు పాల్గొన్నారు.

## కాళేశ్వర ఆలయానికి పోటెత్తుతున్న భక్తులు..

### పెరుగుతున్న భక్తుల రద్దీ..

### వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలి...

### జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశాలు..

**కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్త :** కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవస్థానంలో భక్తుల రద్దీ పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర వైద్య సేవలకు అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యాధికారులను ఆదేశించారు శనివారం కాళేశ్వర ముక్తీశ్వర స్వామి దేవాలయాన్ని సందర్శించిన కలెక్టర్ స్వామి దర్శనానికి క్యూ లైన్ ఉన్న భక్తులతో మాట్లాడారు. విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి మూర్ఛ వచ్చి పడిపోగా, భక్తురాలు సొమ్మసిల్లి పడిపోయిన సందర్భంగా తక్షణమే తక్షణ వైద్య సేవలు అందించడానికి వీలుగా దేవాలయంలో అంబులెన్స్ అందుబాటులో ఉంచాలని వాకీ టాకీ ద్వారా వైద్యాధికారులను ఆదేశించారు. దేవాలయం వద్ద భక్తుల రద్దీ అనూహ్యంగా పెరుగుతున్న నేపథ్యంలో అత్యవసర పరిస్థితులకు తక్షణ వైద్యసహాయం అందించేలా అంబులెన్స్ సేవలు ఏర్పాటు చేయాలని సూచించారు. రానున్న మూడు రోజులు భక్తులు భారీగా వచ్చే అవకాశం ఉందని, ముందస్తు చర్యలు తీసుకోవడం అనివార్యమని తెలిపారు. భక్తుల ఆరోగ్య భద్రతను దృష్టిలో ఉంచుకుని ఆలయం సమీపంలో అంబులెన్స్‌ను 24 గంటల పాటు సిద్ధంగా ఉంచాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. అదేవిధంగా, అత్యవసర వైద్య సేవలకు అవసరమయ్యే వైద్య సిబ్బంది, మందులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. భక్తుల సౌకర్యార్థం ఇప్పటికే పలు చర్యలు తీసుకున్నామని, మరింత సమర్థవంతంగా సేవలు అందించేందుకు వైద్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ పేర్కొన్నారు. భక్తులు ఎలాంటి అసౌకర్యానికి లోనవ్వకుండా ఉండేందుకు అధికారులు వైద్య సిబ్బంది నిరంతరం పర్యవేక్షణ కొనసాగించాలని, అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మూర్ఛ, కళ్ళు తిరిగి పడిపోయిన మహిళను హుటాహుటిన వైద్య సేవలకు తరలించడం పట్ల సిబ్బందిని అభినందించారు.













# మున్సిపల్ కార్యాలయంలో సమీక్ష

**- పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి**

**- ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియ త్వరగా పూర్తిచేయాలి**

**- ఆస్తిపన్ను వసూళ్లపై దృష్టిసారించాలి**

**- జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్**

*జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :*

మున్సిపల్ అధికారులు, సిబ్బంది పట్టణంలోని పారిశుధ్య నిర్వహణపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, అదేవిధంగా ఆస్తిపన్ను వసూళ్ళతోపాటు ఎల్ఆర్ఎస్ దరఖాస్తుల ప్రక్రియను త్వరగా పూర్తిచేయాలని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ ఆదేశించారు. శనివారం పట్టణ కేంద్రంలోని పురపాలక కార్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ పింకేష్ కుమార్ సందర్శించి సెక్షన్‌ల వారీగా అధికారులు, సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్



పింకేష్‌కుమార్ మాట్లాడుతూ పురపాలక పరిధిలో లేఅవుట్ ప్లాట్ల క్రమబద్ధీకరణ కొరకు ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్-2020లో వచ్చిన దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ ప్రక్రియ వేగవంతం చేసి, మాసాంతంలోగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే వార్డుల్లో చెత్త సేకరణ పాయింట్లు, ప్రతిరోజూ చెత్త తరలింపు జరిగే ప్రక్రియను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. డ్రైనేజీలు, రహదారులు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచాలన్నారు. తడి, పొడి చెత్త సేకరణను మరింత మెరుగ్గా నిర్వహించాలని సూచించారు. కాలువల పూడికతీత, సిల్ట్ ఎత్తివేత పనులు క్రమం తప్పకుండా జరగాలన్నారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని తెలియజేశారు. అదే విధంగా పురపాలికకు సంబంధించిన రిజిస్టర్ లను, రికార్డులను, ఖాతాలను సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఆయా వార్డుల వారీగా నివాస గృహాల నుంచి వసూలు చేసిన పన్నుల వివరాలపై ఆరా తీశారు. వంద శాతం వసూళ్ల లక్ష్యంగా ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ సమీక్ష సమావేశంలో మునిసిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, శానిటరీ ఇన్స్పెక్టర్ గోపయ్య, ఆర్ఓ శ్రీనివాస స్వామి, టీపీఎస్ ప్రశాంతి, ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం

*తరిగొప్పుల, మే 24 ప్రభాతవార్త :*

తరిగొప్పులమండలపరిధిలోని అంకుశాపురం గ్రామంలో ఇటీవల వేర్వేరు ఘటనల్లో శివరాత్రి రాజయ్య, తాటికొండ లచ్చవ్వ, కొంక పోచమ్మ మరణించిన విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల యువనాయకుడు బైకాని బాలరాజు, డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదేశాల మేరకు మృతుల కుటుంబాన్ని శనివారం పరామర్శించి బైకాని కొమరమ్మ, లచ్చయ్య ట్రస్ట్ అమ్మ నాన్న ఫౌండేషన్ ద్వారా, కాంగ్రెస్ మండలశాఖ, గ్రామశాఖ ఆధ్వర్యంలో ఒక్కో కుటుంబానికి 5వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేస్తూ, తమ ప్రగాడ సానుభూతి తెలియజేశారు. ఆ యొక్క కుటుంబాలకి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని మండల గ్రామ శాఖ నాయకులు భరోసా కల్పించారు. కార్యక్రమంలో నాయకులు ఎండి. యాకుబ్, కత్తుల సాయిరెడ్డి, కర్ర మోహన్‌రెడ్డి, పోగుల చంద్రమోళి, చిన్నముత్తి యాదయ్య, రాజేష్ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.



# పీసీసీ అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*బచ్చన్నపేట, మే 24 ప్రభాతవార్త :*

బచ్చన్నపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి అల్వాల ఎల్లయ్య, పట్టణ అధ్యక్షుడు కోడూరి మహాత్మ చారి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రదేశ్ పిసిసి అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు, అలాగే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి- అరుణ దంపతుల వివాహ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి




ముఖ్యఅతిథిలుగా రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు కొమ్మూరి ప్రశాంత్ రెడ్డి , జనగామ వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శివరాజ్ యాదవ్ ,జిల్లా ఉపాధ్యక్షుడు గంగం నరసింహారెడ్డి పాల్గొని కేక్ కట్ చేసి సంబరాలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమంలో జై రేవంత్ రెడ్డి జై మహేష్ కుమార్ గౌడ్, జై కొమ్మూరి ప్రతాప్ రెడ్డి అంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా, సీనియర్ నాయకులు బాలకిషన్ గౌడ్, ఎండి. మసూద్, గిద్దెల రమేష్, సిద్దుల గుట్ట చైర్మన్ ఆముదాల మల్లారెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పిన్నింటి నారాయణరెడ్డి, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు చెరుకూరి శ్రీనివాస్, ఓబిసి సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు, కోడువా టూర్ డైరెక్టర్ నిమ్మ కరుణాకర్ రెడ్డి సూత్రపు రామకృష్ణ, గ్రామశాఖ అధ్యక్షులు గణపురం నాగేష్, నిమ్మ కరుణాకర్ రెడ్డి, ఆంజనేయులు గౌడ్, పార్టీ నాయకులు గుర్రపు బాలరాజు, శ్రీనివాస్‌రెడ్డి, యాదిరెడ్డి, పిన్నింటి బాబురెడ్డి, పస్తం పోచయ్య, సిరిపాటి రామదాస్, చింతల కర్ణాకర్, దాచేపల్లి రాజయ్య, సందెల రాములు, అంబాల ఆగయ్య గౌడ్, దేవరకొండ రమేష్ ,అవధూత శ్రీనివాస్, జంగిటి సిద్ధులు, కోక్కల కొండ బాబు, నీళ్ల కృష్ణవేణి, జాంగిర్ తదితరులు పాల్గొన్నారు.

## రైతును వెంటాడుతున్న వర్షం!!

**కొనుగోలు కేంద్రాల వద్దే ధాన్యం!!**

**ఆదుకోవాలని అన్నదాత వేడుకోలు**

*(పరకాల ప్రభాత వార్త)*

కురుస్తున్న వానాలకు అన్నదాత కుదేలవుతున్నాడు. ఎన్నో ఆశలతో రబీలో వేసిన వరి పంట అమ్మేందుకు, పలు ప్రయాసలతో కొనుగోలు కేంద్రానికి తీసుకువస్తే, కుంటి సాకులతో సిబ్బంది ధాన్యం కాంటకు వేయడానికి నిరాకరించిస్తే, అకాల వర్షలకూ కల్ల ముందే ధాన్యం తడిసి ముద్దవుతుంటే దిక్కుతోచని పరిస్థితిలో రైతులున్నారు. పరకాల డివిజన్ ల్లో రబీలో చెరువులు, మోటార్ల కింద సుమారు 5వేల ఎకరాల్లో రైతులు వరి పంట సాగు చేశారు. వాతావరణ పరిస్థితులను తట్టుకుని దిగుబడులు ఆశాజానకంగా వున్నాయి. కోసిన పంట ధాన్యాన్ని ధాన్యం కొనుగోలు కేంద్రానికి తరలించారు. వచ్చిన ధాన్యాన్ని వెంట వెంట తూకం వేసి తరలించడంలో జాప్యం కారణంగా కొనుగోలు కేంద్రం వద్దే ధాన్యం నిలువచేయక తప్పలేదు. గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు ధాన్యం తడవకుండా ఉండేందుకు, ధాన్యం పైన తార్పాలిన్, పాలితిన్ కవర్లతో రక్షణ చర్యలు చేపట్టినప్పటికి, వర్షం వరద నీరు ధాన్యాన్ని ముంచెత్తడంతో రైతులు ఆందోళనలకు గురవుతున్నారు. శుక్రవారం రాత్రి కురిసిన వర్షానికి, కొనుగోలు కేంద్రం వద్ద తూకం వేయని ధాన్యం తడిసిందని రైతులు అంటున్నారు. సామాన్యంగాపరకాల ప్రాంతంలో రైతులు పంటలను ఆలస్యంగా సాగు చేస్తుంటారు. దాంతో చెలల్లో పంటకోత కోయకుండా ఉందని, వర్షం, చెలల్లో బురద కారణంగా హార్వెస్టర్ నడవడం సాధ్యం కాదని, కూళీలు దొరకని పరిస్థితిలో ధాన్యం చేతికిరాక ఆర్థికంగా నష్టపోవాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అకాల వర్షాలతో రైతులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు కొనుగోలు కేంద్రాలను సందర్శించిన వారు లేరని అంటున్నారు. ఇప్పటికైనా ధాన్యం వెంట వెంటనే కాంటా వేసే లాగా, లారీలను కేటాయించాలని, హమాలి కొరత తీర్చాలని, ధాన్యం రవాణా జరిగేలా చూడాలని, నష్టపోయిన రైతులను ఆదుకోవాలని అధికారులను అన్నదాతలు కోరుతున్నారు.

# నేరాలు-దారుణాలు

## పిడుగుకు ఆవు మృతి

*భీమదేవరపల్లి మే 24 ప్రభాతవార్త:*



భీమదేవరపల్లి గ్రామంలో పిడుగుపాటుకు పాడావు మృతి చెందింది. శనివారం రోజు న స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం భీమదేవరపల్లి గ్రామంలో పాడి రైతు అయినా పోలు ఐలయ్య కు చెందిన పాడి ఆవు శనివారం ఉదయం తెల్లవారుజామున పిడుగు పడటంతో 80 వేల విలువ కలిగిన ఆవు మృతి చెందింది. బాధిత రైతు పాడి ఆవు మృతి చెందడంతో ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## కోతిని, ద్విచక్ర వాహనం డీ ఇద్దరికి తీవ్ర గాయాలు

*కొత్తగూడ మే 24 ప్రభాత వార్త*







కోతిని డీకొని ఇద్దరికి గాయాలు అయిన సంఘటన గుంజేడు ముసలమ్మ దేవస్థానం సమీపంలో శనివారం చోటు చేసుకుంది బాటసారులు తెలిపిన ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. కొత్తగూడ మండలంలోని ఉంచగూడెం గ్రామానికి చెందిన కుంజ సాంబయ్య మరియు వాసం నాగమయ్య మహబూబాబాద్ జిల్లాలోని కంబాల పెళ్లికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా ఒకసారి గా కోతి లడ్డు తాగడంతో ఇద్దరికీ తీవ్ర గాయాలు అయినవి ఇద్దరినీ 108 అంబులెన్స్ లో నర్సంపేట ఆసుపత్రికి తరలించారు. దెబ్బ తగిలిన కోతి చెట్టు ఎక్కి చెట్టు మీదనే మృతి చెందడంతో దారి వెంట వెళ్లే బాటసారులు కోతి ఎలా చనిపోయిందని ఆశ్చర్యపోతున్నారు.

## మనస్థాపంతో వ్యక్తి ఆత్మహత్య

*బచ్చన్నపేట, మే24 ప్రభాతవార్త :*



కుటుంబ కలహాలతో మనస్థాపానికి గురై వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న సంఘటన మండలంలోని దబ్బగుంటపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. మృతుడు తండ్రి ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. దబ్బగుంటపల్లి గ్రామానికి చెందిన దండు సిద్ధులు నలుగురు సంతానంలో పెద్దవాడైన దండు కిష్టయ్య(37) భార్య భర్తల మధ్య కుటుంబ కలహాల కారణంగా శనివారం ఉదయం తన వ్యవసాయ బావి వద్ద ఎవరు లేని సమయంలో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సంఘటన స్థలానికి ఎస్ఐ హమీద్ చేరుకోని కేసునమోదు చేసి దార్యప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై దాడి

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*

ఓ వివాహితను వేధింపులకు గురిచేస్తున్నాడన్న ఆరోపణపై మండలంలోని కొల్లాపురం గ్రామానికి చెందిన మట్టపల్లి నవీన్‌పై దాడి చేసి గాయపరచిన సంఘటన శనివారం జరిగింది. ఈ సంఘటన నేపథ్యంలో ఇరు వర్గాల నుండి అందిన ఫిర్యాదుల మేరకు రెండు కేసులు నమోదు చేసి విచారణ జరుపుతున్నట్లు ఎస్ఐ గిరిధర్‌రెడ్డి తెలిపారు. కొల్లాపురం గ్రామానికి చెందిన నవీన్ అదే గ్రామానికి చెందిన ఓ వివాహితను కొంతకాలంగా వేధింపులకు గురి చేస్తున్నాడని, వేధింపులు తట్టుకోలేక ఈనెల 17న ఆమె పురుగులమందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిందని, ఆసుపత్రిలో చికిత్స అనంతరం శనివారం ఆమె కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నవీన్‌పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. ఇదిలా ఉండగా నవీన్ వేధింపులను ధృష్టిలో పెట్టుకొని శనివారం సదరు వివాహిత సంబంధీకులు గ్రామంలో రోడ్డుపై వెళుతున్న నవీన్‌ను అడ్డుకొని కర్రలతో దాడికి పాల్పడడంతో అతనికి తీవ్రగాయాలయ్యాయని, చికిత్స నిమిత్తం మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించడం జరిగిందని ఎస్ఐ తెలిపారు. ఈ సంఘటనపై నవీన్ ఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన వారిపై కూడా కేసు నమోదు చేసినట్లు తెలిపారు.




# సరస్వతి పుష్కరాలలో మత్స్యశాఖ పటిష్ట భద్రత..

## ప్రమాద బారిన పడకుండా చర్యలు.. 50 మంది గజ ఈతగాళ్లని నియమించిన కలెక్టర్

కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్తసరస్వతి పుష్కరాలను పురస్కరించుకుని త్రివేణి సంగమం కాళేశ్వరం వద్ద భక్తుల రద్దీ భారీగా ఉన్న నేపథ్యంలో, భక్తులు ఎలాంటి ప్రమాద బారిన పడకుండా సురక్షి తంగా పుణ్యస్నానాలు చేయడానికి మత్స్యశాఖ ప్రత్యేక భద్రతా చర్యలు చేపట్టింది మత్స్యశాఖ ఆధ్వర్యంలో మెయిన్ ఘాట్ మరియు సరస్వతి ఘాట్‌ల వద్ద రెండు షిఫ్ట్‌ల్లో విధుల నిర్వహణకు 50 మంది గజ ఈతగాళ్లు, 15 మంది మత్స్యశాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ నియమించారు. భద్రత కోసం మూడు మర పడవలు, లైఫ్ జాకెట్లు, లైఫ్ బాయ్స్ (రింగులు) వంటి అవసరమైన రక్షణ సామాగ్రి అందుబాటులో ఉంచారు ఈతగాళ్లు నది నీటిలో నిరంతరం పహారా కాస్తూ భక్తుల సురక్షి త స్నానానికి పటిష్టంగా సహకరిస్తున్నారు. ప్రత్యేకంగా భక్తులు పుష్కర స్నానాలు చేయు సందర్భంలో ఏర్పాటు చేసిన బారికేడింగ్ దాటి రాకుండా సంగమంలో గజ ఈతగాళ్ళు పహారా పర్యవేక్షణ కొనసాగుతోంది. నీటిలో ఆడుకునే పిల్లలు, వృద్ధులు వంటి వారి రక్షణకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారు. నిరంతర పర్యవేక్షణకు భూపాలపల్లి, మంచిర్యాల మత్స్యశాఖ అధికారులు విజయ్ కుమార్, అవినాష్‌లను నియమించినట్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



తెలిపారు. భక్తులకు మత్స్యశాఖ విజ్ఞప్తి భక్తులు నదిలో దిగేటప్పుడు అధికారుల సూచనలు పాటించాలి. రక్షణ చర్యలకు సహకరించి, ఏదైనా అత్యవసర పరిస్థితుల్లో సమీప గజ ఈతగాళ్లను సంప్రదించాలి. భద్రతే మొదటి ప్రాధాన్యత. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో వ్యవహరించి, ఈ పుణ్యకాలాన్ని సురక్షి త పుష్కర స్నానం ఆచరించాలని సూచించారు.

## చిన్నారుల కోసం ఉచితంగా కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు..



**కాళేశ్వరం, మే 26, ప్రభాతవార్త** సరస్వతి పుష్కరాల సందర్భంగా భక్తులు పెద్ద సంఖ్యలో సరస్వతి ఘాట్‌కు చేరుకుంటున్నారు. పుష్కరాల ప్రత్యేకతను మరింత ఆసక్తికరంగా మార్చడంలో భాగంగా, ఘాట్ ప్రాంగణంలో చిన్నారుల కోసం ప్రత్యేకంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక చొరవతో కిడ్స్ ప్లే జోన్ ఏర్పాటు చేశారు. ఈ ప్లే జోన్ ఉచితంగా అందుబాటులో ఉండి, భక్తుల కుటుంబాలతో వచ్చిన చిన్నారులు ఇక్కడ వివిధ రకాల ఆటలలో పాల్గొని ఆహ్లాదకరంగా గడుపుతున్నారు. జంపింగ్ క్యాసిల్స్, స్లైడ్స్, స్వింగ్‌లు, బాల్ పూల్ వంటి ఆకర్షణీయమైన ఆట వస్తువులు ఏర్పాటు చేయబడ్డాయి. పిల్లల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ, ప్లే జోన్ వద్ద సిబ్బందిని నియమించి పిల్లల పర్యవేక్షణ చేపట్టారు. ఈ ఏర్పాటు వల్ల భక్తులు నిమగ్నమైన సమయంలో వారి పిల్లలు ఆనందంగా గడిపే అవకాశం లభిస్తోంది. పుష్కరాలను సందర్శించే ప్రతి కుటుంబానికీ ఇది అదనపు ఆకర్షణగా మారింది. ఈ కిడ్స్ ప్లే జోన్‌ను సమర్థంగా నిర్వహిస్తూ, పుష్కరాల సందర్శకులకు ఆనందాన్ని అందించడంలో భాగస్వాములవుతున్నారు నిర్వాహకులు.

## వర్షంలో ట్రాఫిక్ ను క్రమబద్ధీకరించిన ఎస్పీ ..

**కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్త** శుక్రవారం రాత్రి కాళేశ్వరంలో కురిసిన భారీవర్షానికి పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ పాయింట్లు బురదమయం కావడంతో రాత్రికి రాత్రే రంగంలోకి దిగిన కలెక్టర్, రాహుల్ శర్మ, ఎస్పీ కిరణ్ ఖరే సమన్వయంతో యుద్ధ



ప్రాతిపతికన చర్యలు చేపట్టి కొన్ని ప్రత్యామ్నాయ పార్కింగ్ స్థలాలు, హోల్డింగ్ ప్రదేశాలను సిద్ధం చేశారు. శనివారం వేలాది వాహనాల్లో లక్షలాదిగా భక్తులు తరలి రావడంతో ట్రాఫిక్ జామ్ అయింది. దీంతో రంగంలోకి దిగిన ఎస్పీ కిరణ్ ఖరే కాలినడకన, ఏఎస్పీలు చేతన్ నితిన్, రాహుల్ రెడ్డి, సిఐ రామచందర్ రావుతో కలిసి కాళేశ్వరం నుంచి అన్నారం వరకు ట్రాఫిక్ జామ్ మార్గాన్ని వర్షంలో తడుస్తూ, సిబ్బందికి వాకి టాకీ ద్వారా ఎప్పటికప్పుడు చేపట్టాల్సిన చర్యలపై దిశానిర్దేశం చేస్తూ, ట్రాఫిక్ పునరుద్ధరణకు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. సరస్వతి పుష్కరాలకు లక్షలాదిగా తరలి వస్తుండడంతో పాటు పుష్కర స్నానానికి మరో రెండు రోజులే మిగిలి ఉండటంతో భక్తులు పెద్ద ఎత్తున వాహనాల్లో తరలిస్తున్నారని, భక్తుల భద్రతా, ట్రాఫిక్ నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, పోలీసు యంత్రాంగం అనునిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని అన్నారు. పుష్కరా ల్లో భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా సేవలు అందించాలని అన్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగ కుండా సురక్షి త ప్రయాణాలు చర్యలు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# ముగిసిన ఉపాధ్యాయ శిక్షణ కార్యక్రమం..

## ప్రభుత్వ పాఠశాలలపై నమ్మకం కలిగేలా విద్యను బోధించాలి... జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్



**మహదేవపూర్, మే 24, ప్రభాతవార్త** పాఠశాల విద్యాశాఖ(డి.యస్.సి) మరియు రాష్ట్ర విద్యా పరిశోధన శిక్షణ సంస్థ(యస్ సి.ఈ.అర్. టి) తెలంగాణ, హైదరాబాద్ వారు సంయుక్తంగా రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న మౌలిక భాషా గణిత సామర్థ్యాల సాధన(ఎఫ్ యల్ యన్) పై కోర్స్ డైరెక్టర్ మరియు మహదేవపూర్ మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు ఆధ్వర్యంలో ప్రాథమిక మరియు ప్రాథమికోన్నత పాఠశాలలో బోధిస్తున్న ప్రధానోధ్యాయులకు, సెకండరీ గ్రేడ్ టీచర్లకు మహదేవపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఐదు రోజుల పాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా జిల్లా విద్యాధికారి ముద్దమల్ల రాజేందర్ పాల్గొని మాట్లాడుతూ... ఈ ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పిల్లలకు వ్యయా ప్రయాసాలకోర్చి ఐనా నేర్పించి, మంచి ఫలితాలు తీసుకొచ్చినట్లైతే ప్రభుత్వ పాఠశాలల పైనా గానీ, ప్రభుత్వ ఉపాధ్యాయుల పైనా గానీ మంచి నమ్మకం ఏర్పడి, ప్రభుత్వ పాఠశాలలు పది కాలాల పాటు నిలుస్తాయని తెలియజేశారు. అలాగే వారితో పాటు అకాడమిక్ మానిటరింగ్ అధికారి కాయిత లక్ష్మణ్ పాల్గొని మాట్లాడుతూ.... ఐదు రోజులు శిక్షణ కార్యక్రమములో నేర్చుకున్న బోధన పరమైన మెళకువలను గనుక మన పాఠశాలలో ఖచ్చితంగా ఉపయోగించినట్లయితే విద్యార్థులు అభ్యాసన సామర్థ్యాలు మెరుగుపడి, ఫలవంతమైన అభ్యాసన ఫలితాలు వెలువడుతాయని తెలియచేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమాన్ని ప్రతి యొక్క ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు అందరూ సద్వినియోగ పరుచుకున్నారని, వృత్తి, బోధనపరమైన నైపుణ్యాలను మెరుగు పరుచుకొని పిల్లల విద్యాభివృద్ధికి పాటుపడతారని ఉపాధ్యాయులను ఉద్దేశించి మండల విద్యాధికారి బాల్నే ప్రకాష్ బాబు కోరడం జరిగింది. ఈ కార్యక్రమములో మండల రిసోర్స్ పర్సన్స్ గా బాధ్యతలు నిర్వర్తించిన నవీన, స్పందన, మనోజ్, సాంబయ్య, అర్జున్, సదయ్య, కుమార స్వామి, రాంబాబు లకు జిల్లా విద్యాధికారి శాలువాతో సన్మానం చేయడం జరిగింది. ఇట్టి శిక్షణ కార్యక్రమములో సీనియర్ ఉపాధ్యాయులు తిరుపతి, కల్యాణి, శంకర్, శ్రీను, రాజు కుమార్, సునీత, కోటేష్, మొండయ్య, ఎర్రయ్య, పద్మ, శ్యామ్, ప్రవంతి, రమేష్ , రాము తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయ వృత్తి అన్నింటికంటే గౌరవ ప్రదమైనది : తహశీల్దార్

**మహాముత్తారం, మే 24, ప్రభాతవార్త** మహాముత్తారం మండల కేంద్రంలో జరిగిన ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు సమావేశంకు మండల విద్యాశాఖ అధికారి ఎం రవీందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల తాసిల్దార్ దండు శ్రీనివాస్ మరియు జిల్లా పరిశీలన అధికారి టీ. స్వామి పాల్గొన్నారు. ఈ సమావేశంలో తాసిల్దార్ మాట్లాడుతూ.. ఉపాధ్యాయుల వృత్తి అన్నిటికంటే గౌరవ ప్రధానమైనదని, సమాజ నిర్మాణం ఉపాధ్యాయుల చేతిలోనే ఉందని, అందుకు అనుగుణంగా కృషి చేయాలని, విద్యార్థులలో జీవన నైపుణ్య విలువలను పెంపొందించాలని తెలిపారు. ఈ సమావేశంలో మండల విద్యాధికారి కోర్సు డైరెక్టర్ మండల రవీందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఉపాధ్యాయుడు మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పు చెందాలని, విద్యార్థులలో అవసరమైన అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని, అది వృత్యంతర శిక్షణలతో నేర్చుకోవాలని తెలంగాణ ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరం అమలు పరుస్తున్న ఎఫ్ ఎల్ ఎన్, ఏ ఎక్స్ ఎల్, ఐసీటీ ఏఐ లెర్నింగ్ పట్ల ప్రతి ఉపాధ్యాయుడు అవగాహన పెంపొందించుకోవాలని, వాటిని సమర్థవంతంగా తరగతి గదిలో అమలు పరచాలని, ప్రతి పాఠశాలలో ఎఫ్ ఎల్ ఎన్ కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలని



విద్యార్థులలో ఆశించిన అభ్యసన సామర్థ్యాలను పెంపొందించాలని అందుకు అనుగుణంగా ఉపాధ్యాయుల కృషి చేయాలని అన్నారు. శిక్షణలో నేర్చుకున్న అంశాలను తరగతి గదిలో అమలుపరిచినప్పుడే విద్యాసామర్థ్యలు పెంపొందించబడతాయి అని, వచ్చే విద్యాసంస్థల ప్రతి పాఠశాల విద్యార్థుల నమోదు శాతం పెంపొందించాలని, సమాజ సమయాన్ని పెంపొందించి పాఠశాలల మౌళిక వసతులు కల్పన కృషి చేయాలని తెలిపారు. శిక్షణలో పాల్గొన్న ఉపాధ్యాయులలో బెస్ట్ పార్టిసిపెంట్ ని గుర్తించి సన్మానించారు. ఎమ్మార్పి లను ఎమ్మార్వో ను ఘనంగా ఎంఈఓ సన్మానించారు.

## పంచాయతీ కార్మికుని కుటుంబానికి పుట్ట మధు పరామర్శ

*కాటారం, మే 24, ప్రభాతవార్త*

కాటారం మండలం గంగారం గ్రామానికి చెందిన గ్రామ పంచాయతీ మల్టీపర్పస్ వర్కర్ మంతెన శ్రీనివాస్ కాళేశ్వరం లో సరస్వతి పుష్కరాలల్లో విధి నిర్వహణలో ఇటీవల మరణించగ వారి చిత్రపటానికి మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పూలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్, యూత్ మండల అధ్యక్షులురామిల్ల కిరణ్, కుడుదుల రాజబాపు, నరివెద్ది శ్రీనివాస్, కొండగుర్ల వెంకటస్వామి, జక్కు శ్రవణ్, చిట్యాల సమ్మయ్య, కొండపర్తి రమేష్, ఇప్ప నాగరాజు, చిట్యాల సమ్మయ్య, బొమ్మన వీర రెడ్డి, చిర్ల చెందు, రామ్ రెడ్డి, సెనం రమేష్, మంథని వాసంతు, సాగర్, సతీష్, చిపెల్లి చిన్ని, మరపాక బాపు, నీలాల మహేష్, తదితరులు ఉన్నారు.

## పుష్కర భక్తులకు రాగి జావా పంపిణి

*కాటారం, మే 24, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో సరస్వతి పుష్కరాల సందర్భంగా కాళేశ్వరం వచ్చే భక్తుల కోసం కాటారం మాజీ ఎంపీపీ పంతకాని సమ్మయ్య ఆధ్వర్యంలో చివరి మూడు రోజులు రాగి జావా మరియు వాటర్ బాటిల్స్ పంపిణి చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా భక్తులు రాగి జావా పంపిణీని స్వీకరించి ఆనందం వ్యక్తం చేశారు కాటారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, మంథని నియోజకవర్గ యూత్ అధ్యక్షులు చీమల సందీప్, మాజీ ఉప సర్పంచ్ నాయిని శ్రీనివాస్, కొట్టే శ్రీశైలం, సుగుణ, స్వప్న, భూపెల్లి రాజు, గద్దం కొమురయ్య యాదవ్, తిరుపతి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగులకు సెలవుల్లోవు అనే వార్తను ఖండించిన రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మే 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

నిన్న అనగా ది 24. 5. 2025 న ఒక దినపత్రికలో ఆర్టీసీ ఉద్యోగులకు నేటి నుంచి సెలవులు లేవు అనే వార్తను ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను ఖండించారు. రీజియన్ వ్యాప్తంగా అన్ని డిపోలలో ప్రతిరోజు సుమారు పదిమంది ఉద్యోగులకు లీవులు ఇస్తున్నామని, అలాగే ప్రతి డిపోలో ఐదు ఆరుగురు ఉద్యోగులు సిక్కులో ఉంటున్నారని అన్నారు. బలవంతంగా డబుల్ డ్యూటీలు అధికారులు చేయిస్తున్నారంటూ వచ్చిన ఆరోపణను ఆయన ఖండించారు. విల్లింగ్ ఉన్న కండక్టర్ డ్రైవర్లనే డబుల్ డ్యూటీ అడుగుతున్నామని బలవంతంగా ఎవరిని డబల్ డ్యూటీలు చేయమని ఒత్తిడి చేయడం లేదని అన్నారు. ఇష్టపూర్వకంగా డబల్ డ్యూటీలు చేసే వారిని మాత్రమే డ్యూటీ కి పంపిస్తున్నామని, వారికి డిడి అమోంట్ కూడా ఇస్తున్నామని అన్నారు. కుటుంబ అవసరాల నేపథ్యంలో స్వచ్ఛందంగా కొంతమంది ఉద్యోగులు డిడి ఎమోంటు కొరకు డబుల్ డ్యూటీలు చేస్తామని వచ్చి కంట్రోల్ చాట్లో డ్యూటీ వేయించుకొని మరీ వెళ్తున్నారని అన్నారు. అంతేకానీ బలవంతంగా ఏ ఉద్యోగిని డబుల్ డ్యూటీ చేయమని ఒత్తిడి చేయడం లేదని అన్నారు. ఉద్యోగులపై ఎటువంటి పని భారం పని ఒత్తిడి కూడా చేయటం లేదని అన్నారు. పనిభారం వల్ల



ప్రమాదాలు జరుగుతున్నాయి అనేది అవాస్తమని అన్నారు. ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ ఆదేశానుసారం డ్రైవర్ల ఆరోగ్య పరిస్థితి, వారి స్థితిగతులను పరిశీలించి వారికి సహాయం చేయడం కొరకు ప్రతి డిపోలో ఇద్దరు హెల్త్ వాలంటీర్లు, ఒక డీఐ, ఒక సేఫ్టీ వార్డెన్ మొత్తం డిపో కి నలుగురు చొప్పున వరంగల్ రీజియన్ లోని 9 డిపోల్లో 36 మందిని ఎండి గారి ఆదేశానుసారం నియమించామని అన్నారు. ప్రతిరోజు ఈ నలుగురు ప్రతి డ్రైవర్ యొక్క ఆరోగ్య పరిస్థితిని, కుటుంబ నేపథ్యంలో ఎటువంటి పని ఒత్తిడి ఉండకుండా వారిని పరిశీలించడం, ఆరోగ్య పరంగా ఏమైనా ఇబ్బందులు ఉంటే వెంటనే ఆర్టీసీ హనుమకొండ డిస్పెన్సరీకి, మరియు అవసరాన్ని బట్టి తార్నాక హాస్పిటల్ కూడా రిఫర్ చేస్తూ సరైన సమయంలో వారికి ట్రీట్మెంట్ ఇవ్వడం కూడా జరుగుతుందని అన్నారు. డిపోలలో డ్రైవర్ కండక్టర్ లకి వృత్తిపరంగా ఎవరికైనా సమస్యలు ఉంటే సంబంధిత అధికారి దృష్టికి తీసుకొని వెళ్లాలని, అధికారులు కూడా పట్టించుకోక పోతే రీజనల్ మేనేజర్ కార్యాలయం లో తనని కలవచ్చని రీజినల్ మేనేజర్ డి. విజయభాను అన్నారు.

## సాగంటి మంజుల కి హానరరీ డాక్టరేట్ అవార్డు

### న్యూఢిల్లీ కేంద్రంగా పనిచేస్తున్న ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ

*మే 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

న్యూఢిల్లీ వేదికగా ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ (యు ఎస్ ఏ )గుర్తింపు పొందిన సంస్థ తరఫున మంజుల కి "డాక్టరేట్ ఇన్ సోషియల్ సర్వీసెస్" హానరరీ డాక్టరేట్ అవార్డు అందించనున్నారు. ఆమె ప్రొఫైల్ మరియు అప్లికేషన్ను పరిశీలించిన అనంతరం, అకాడమీ మేనేజ్మెంట్ ఆమోదించడంతో ఈ అవార్డు అందించబడుతోంది. ఈ గౌరవ ప్రదాన కార్యక్రమం 2025 జూన్ 28న, దక్షి ణ భారతదేశంలో నిర్వహించనున్నారు. సామాజిక సేవలలో విశిష్ట సేవలకుగాను హానరరీ డాక్టరేట్ అవార్డుసమాజ సేవలో చేసిన అపూర్వ కృషిని గుర్తించి, సాగంటి మంజుల కి "డాక్టరేట్ ఇన్ సోషియల్ సర్వీసెస్" హానరరీ డాక్టరేట్ అవార్డును ప్రదానం చేయనున్నారు. ఈ గౌరవాన్ని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ, న్యూఢిల్లీలోని ఉత్తమ్ నగర్లో ఏర్పాటు చేసిన సంస్థ, ఆమోదించింది. ఇది ఆసియా ఇంటర్నేషనల్ కల్చర్ రీసెర్చ్ యూనివర్సిటీ ఆధ్వర్యంలో పనిచేస్తోంది. ఈ సంస్థ అంతర్జాతీయ గుర్తింపు (ఐ ఏ ఓ, యూఎస్ ఏ) కలిగి ఉండటమే కాకుండా,



భారత ప్రభుత్వ విభాగాలు వంటి నితీ ఆయోగ్, ఎం ఎస్ ఎం ఈ, మరియు సామాజిక న్యాయం, సాధికారిత మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందిన సంస్థ. సాగంటి మంజుల ప్రొఫైల్ మరియు సేవలను పరిశీలించిన తరువాత, అకాడమీ వారు గౌరవ డాక్టరేట్ అవార్డు ప్రదానం చేయాలనే నిర్ణయం తీసుకున్నారు. ఈ పురస్కార కార్యక్రమం 2025 జూన్ 28న, దక్షి ణ భారతదేశంలో జరిగేలా యాజమాన్యం ప్రకటించింది. ఆమెకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం అని ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ తెలియజేసింది. నా జీవితంలో మరో మైలురాయిసాగంటి మంజుఈరోజు నా జీవితంలో మర్చిపోలేని రోజు అని నా జీవితంలో మరో మైలురాయని గౌరవ డాక్టరేట్ పొందిన సాగంటి మంజుల అన్నారు. ఈరోజు నన్ను గౌరవ డాక్టరేట్ కి ఎంపిక చేయడం నా జీవితంలో మరో మైలురాయని తనని గౌరవ డాక్టరేట్ కి ఎంపిక చేసిన ఆసియా వేదిక్ ఇంటర్నేషనల్ కల్చర్ అండ్ రీసెర్చ్ స్ఫూర్తి అకాడమీ (న్యూఢిల్లీ యు ఎస్ ఏ) కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.

## శనివారం సరస్వతి పుష్కరాలకు భారీగా ప్రయాణికులు

### కాలేశ్వరానికి భారీగా పోటెత్తిన ఆర్టీసీ ప్రయాణికులు

### ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను

*మే 24, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*

శనివారం రోజున సరస్వతీ పుష్కరాలకు కాలేశ్వరం కి భారీగా ఆర్టీసీ ప్రయాణికులు ప్రయాణించారని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను స్థానిక ప్రభాతవార్తకు తెలియజేశారు. శనివారం 9 డిపోల నుండి ఆర్టీసీ బస్సుల్లో 701 ట్రిప్పులలో 45,000 మంది ప్రయాణికులు ఆర్టీసీ బస్సులలో ప్రయాణించారని సంస్థకు భారీ ఆదాయం వచ్చిందని అన్నారు. గత తొమ్మిది రోజుల కంటే ఈరోజు శనివారం భారీగా ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించారని అత్యధికంగా మహిళలు మహాలక్షి ్మ పథకం బస్సులను వినియోగించుకున్నారని అన్నారు. నేడు రేపు కూడా భారీ ఎత్తున ప్రయాణికులు ప్రయాణించే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు




ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ప్రతి డిపోలో, జిల్లా హెడ్ క్వార్టర్ లో బస్సులను అందుబాటులో ఉంచామని, సిబ్బంది కూడా సిద్ధంగా ఉన్నారని, కాబట్టి నేడు రేపు అనగా ఆదివారం సోమవారం రెండు రోజులు ఆర్టీసీ బస్సులో ప్రయాణించాలని, సోమవారం పుష్కర స్నానానికి చివరి రోజు అవుతున్నందున అధిక సంఖ్యలో బస్సులను, సిబ్బందిని సిద్ధంగా ఉంచామని అన్నారు. ప్రయాణికులందరూ ప్రైవేటు వాహనాల్లో ప్రయాణించవద్దని, ప్రమాదాలకు గురికావద్దని, ప్రైవేటు వాహనాల వలన కాలేశ్వరంలో ట్రాఫిక్ జామై అనేక ఇబ్బందులు పడుతున్నారని, కావున ప్రైవేట్ వాహనాల్లో ప్రయాణించకుండా ఆర్టీసీ బస్సులో ప్రయాణించి ఆర్టీసీని ఆదరించాలని ఆర్టీసీ వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను తెలియజేశారు.

## మృతుడి కుటుంబానికి చిన్ననాటి స్నేహితుల ఆర్థికసాయం

*రఘునాథపల్లి, మే 24 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలం మండెలగూడెం గ్రామంకు చెందిన తమ చిన్ననాటి స్నేహితుడు లింగరబోయిన భాస్కర్ గత ఏప్రిల్ 2న యాదాద్రి జిల్లా ఆలేరు వద్ద రోడ్డు ప్రమాదంలో మరణించారు. అతనికి భార్య, ఇద్దరు పిల్లలు అశ్విని, సర్వేష్ ఉన్నారు. ఈ సందర్భంగా కుటుంబ ఆర్థిక పరిస్థితులు, పిల్లల యొక్క భవిష్యత్ను దృష్టిలో ఉంచుకుని తమ పదవ తరగతి స్నేహితులైన 2000-01బ్యాచ్కు చెందిన అందరు కలిసి తమవంతు సహాయంగా ఒకలక్ష రూపాయలను భాస్కర్ కూతురు అశ్విని పేరుమీద పోస్టాఫీసులో ఫిక్స్డ్ డిపాజిట్ చేసి శనివారం బ్యాంక్ పాస్బుక్, బాండ్ పేపర్స్ను వారి కుటుంబానికి అందించారు. ఈ కార్యక్రమంలో కర్ల క్రిష్ణవేణికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు ఈ కార్యక్రమంలో పెర్షకనకరాజు, మస్సి చంద్రమౌళి, దుడుక హరిప్రసాద్, కావటికుమార్, చీమల ప్రవీణ్కుమార్, ఉమరాణి, రమదేవి, వంగ, రాజు, యుదవ రెడ్డి. కొంగారి కృష్ణ, భవాని, స్వామి, కనకయ్య, రాజశేఖర్ రేవతి, రాజకుమార్, ఝాన్సిరాణి, లలిత, గోపి. రాజు, శేఖర్, మల్లేష్ భవాని, మల్లేష్, రమేష్ లీలరాణి కనకయ్య జోతి, ధర్మ, రవి, రాజయ్య శేఖర్. గ్రామంలోని పెద్దమనుషులు పాల్గొన్నారు.






## స్లాట్ బుకింగ్ తో మెరుగైన సేవలు

### జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్

*పరకాల మే 23( ప్రభాత వార్త)*

స్లాట్ బుకింగ్ మాడ్యూల్ ద్వారా ఏ రోజు వీలుంటే ఆ రోజు నిర్దేశిత సమయానికి వచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకునేలా స్లాట్ బుకింగ్ ఉపయోగపడుతుందని జిల్లా రిజిస్ట్రార్ డి. ఫణిందర్ తెలిపారు. పరకాల సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. నూతన కార్యాలయంలో జరుగుతున్న పని విధానాన్ని ఆయన పరిశీలించారు. ప్రజలకు కార్యాలయం



ఏర్పాటు చేసిన సౌకర్యాలను చూసి పరకాల సబ్ రిజిస్ట్రార్ ను అభినందించారు. రిజిస్ట్రార్ స్లాట్ బుకింగ్ విధి విధానాల గురించి, బుకింగ్ సమయంలో జాగ్రత్తల గురించి దస్తావేజులేకర్ల కు, ప్రజలకు వివరించారు. ప్రజలకు ఉన్న సందేహాలను పై అవగాహన కల్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సేవల్లో జాప్యం, సిఫార్సులు, దళారుల జోక్యం లేకుండా ప్రజలకు మెరుగైన సేవలు అందడానికి అవకాశం ఏర్పడుతుందన్నారు. స్లాట్ బుకింగ్ ద్వారా అపాయింట్మెంట్ తేదీ, సమయాన్ని కూడా ముందే తెలుసుకోవచ్చని వివరించారు. నిర్దేశిత తేదీ, సమయంలో ఎలాంటి హడావుడి లేకుండా రిజిస్ట్రేషన్ పని పూర్తి చేసుకోవచ్చని వివరించారు. ఇప్పటికే రాష్ట్రం లో కొన్నిసబ్ రిజిస్ట్రార్ కార్యాలయల్లో కొనసాగుతున్న స్లాట్ బుకింగ్ విధానం జూన్ 2 నుండి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సబ్ రిజిస్ట్రార్ కార్యాలయల్లో అమలు కాబోతుందని తెలిపారు. ఈ సమావేశంలో పరకాల సబ్ రిజిస్ట్రార్ డి.సుజన్ కుమార్, కార్యాలయ సిబ్బంది , ప్రజలు దస్తావేజులేకర్లు పాల్గొన్నారు.

## కాట్రపల్లిలో కంటి వైద్య శిబిరం.

*శాయంపేట, మే 24, (ప్రభాతవార్త)*

శాయంపేట మండలం కాట్రపల్లి గ్రామంలో హ్యూమన్ రైట్స్ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ బానోతు దేవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ఎన్జీవో పుష్పగిరి ఐ హాస్పిటల్ సికింద్రాబాద్ వారు కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని 50 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవేందర్ నాయక్ మాట్లాడుతూ సర్వేంద్రియానం నయనం ప్రధానం అని పెద్దలు అన్నారని కండ్లు చాలా ముఖ్యమని ప్రతి ఒక్కరు కండ్లను కాపాడుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి షేక్ గౌస్, మాజీ సర్పంచ్ ఒంటేరు వనమ్మ, వీరస్వామి, సునీల్ ,రాజ్ కుమార్, కర్ణాకర్, వైద్యులు పాల్గొన్నారు.



# ఇద్దరు మావోయిస్టు సభ్యులు లొంగుబాటు

**మావోయిస్టు జనజీవన**

**స్రవంతిలో కలవాలి**

**జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్**

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో, ప్రభాత వార్త,*

నిషేధిత సిపిఐ మావోయిస్టు పార్టీకీ చెందిన ఇద్దరు సభ్యులు 25 జనవరి2025 న ఒకరు, 11 ఏప్రిల్ 2025 న ఇంకొకరు ములుగు జిల్లా ఎస్పీ శబరీష్ ఐపిఎస్ ఎదుట లొంగిపోవడం జరిగింది. ఈ విధంగా లొంగిపోయిన మావోయిస్టులకు సరెండర్ పాలసీలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం నుండి మావోయిస్టు పార్టీలో సభ్యురాలిగా పనిచేసిన మడివి మంగిలి !! నవ్య కి ఒక లక్ష రూపాయలు, మిలిషియా సభ్యుడుగా పని చేసిన దూబ జయరాం కి 25 వేల రూపాయల చొప్పున వారి పునరావాస నిమిత్తం నగదు రివార్డ్ మంజూరు అయినది. ఈ విధమైన రివార్డ్ మొత్తాన్ని ఈ రోజున ములుగు జిల్లా ఎస్పి వారికి అందజేశారు. లొంగిపోయిన వారి పూర్తి వివరాలు:మడవి మంగిలి!! నవ్య, పార్టీ సభ్యురాలు, మణుగూరు, మలంపేంట, ఊసురూ పోలీస్ స్టేషన్ పరిధి, ఛత్తీస్గఢ్ రాష్ట్రం, దూధ జయరాం, మిలిషియా సభ్యుడు పూజరికాంకేరు, కొత్తపల్లి, ఊసురూ పోలీస్ స్టేషన్ పరిది, ఛత్తీస్గఢ్ రాష్ట్రం. మావోయిస్టు జనజీవన స్రవంతిలో కలవాలి. జిల్లా ఎస్పీ శబరిష్ ఐపిఎస్. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భారతదేశంలోనే అత్యుత్తమ్ సరెండర్ పాలసీని అమలు చేస్తోందనీ, లొంగిపోయిన మావోయిస్టులకు రివార్డు డీడీ, వైద్య చికిత్స,



పునరావాస సహాయం అందుతోందనీ, వారు సమాజంలో తిరిగి స్థిరపడేందుకు అన్ని విధాల ప్రభుత్వం మద్దతు అందిస్తోందని ఎస్పీ తెలిపారు. మావోయిస్టులను జనజీవన స్రవంతిలో కలవమంటూ విజ్ఞప్తిచేస్తూ వివిధ పద్ధతులు, మాధ్యమాల ద్వారా అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులకు సమాచారం అందించడం జరుగుతున్నదన్నారు. అజ్ఞాతంలో ఉన్న మావోయిస్టులు బయటికి వచ్చి, జనజీవన స్రవంతిలో కలవడానికి ముందుకు వస్తే, వారు ఏ ప్రాంతంలో ఉన్నప్పటికీ, వారు క్షేమంగా బయటికి వచ్చి జనజీవన స్రవంతిలో కలవడానికి కావాల్సిన తగు ఏర్పాట్లు చేయడంతో పాటుగా, సరెండర్ పాలసీలో భాగంగా తక్షణమే వారికి పునరావాసాన్నీ ములుగు పోలీస్ కల్పిస్తుందని ఎస్పీ శబరిష్ ఐపిఎస్ అన్నారు.

## ములుగు వార్త

## మృతుడి కుటుంబాన్ని పరామర్శ, ఆర్థిక సహాయం

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



మండలంలోని బిసికాలనీ కి చెందిన సుదగాని మునేందర్ గత సంవత్సరం నుంచి క్యాన్సర్ తో బాధపడుతూ ఇటీవలే మరణించగా వారి కుటుంబానికి ఆదర్శ యూత్ అండగా నిలిచారు. మృతుడికి భార్య, ఇద్దరు ఆడపిల్లలు లక్కీ, హనీ లు ఉన్నారు. వారిని యూత్ సభ్యులు శనివారం పరామర్శించి, ఓదార్చారు. కుటుంబ సభ్యులు మనోధైర్యాన్ని కోల్పోవద్దని, ఎల్లప్పుడూ ఆదర్శ యూత్ అండగా ఉంటుందని వారికి ధైర్యాన్ని కల్పించారు. యూత్ ఆధ్వర్యంలో రూ.16 వేలు, కాలనీ ప్రజలు రూ.4200 ఆర్థిక సహాయాన్ని అందించి సహృదయాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆదర్శ యూత్ సభ్యులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరొకరికి తీవ్ర గాయాలు

*నల్లబెల్లి, మే 24, ప్రభాతవార్త*



రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెంది మరొకరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలోని రుద్రగూడెం జాతీయ రహదారిపై శనివారం మధ్యాహ్నం చోటుచేసుకుంది. గ్రామస్తుల కథనం ప్రకారం హనుమకొండ జిల్లా ఆత్మకూర్ మండలం సీతారాంపురం గ్రామానికి చెందిన భూస కుమార్(35)తో పాటు పెండ్లి రాజు అనే వ్యక్తులు నల్లబెల్లి మండలం వల్లె నరసయ్యపల్లి గ్రామంలో బంధువుల ఇంట్లో జరుగుతున్న వివాహ వేడుకలకు హాజరై తిరిగి తమ స్వగ్రామానికి వెళ్తున్న సందర్భంలో మండలంలోని రుద్రగూడెం గ్రామ శివారు జాతీయ రహదారిపై అతివేగంగా ఆపై అజాగ్రత్తగా లారీ డ్రైవర్ లారీని నడుపుకుంటూ ఈ ఇద్దరు వ్యక్తుల ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో బూస కుమార్ అక్కడికక్కడే మృతి చెందాడు. పెండ్లి రాజుకు తీవ్ర గాయాలు కాగా స్థానికులు 108 ద్వారా నర్సంపేట ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స చేయిస్తున్నారు. రాజు పరిస్థితి సైతం విషమంగా ఉందని వైద్యులు తెలిపినట్లు స్థానికులు పేర్కొన్నారు. విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిసింది.

## సీజనల్ వ్యాదులపై అప్రమత్తంగా ఉండాలి

*మరిపెడ,మే24,ప్రభాతవార్త:*



వర్షాకాలంలో వచ్చే సీజనల్ వ్యాదుల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ నాగేశ్వరరావు తెలిపారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డాక్టర్ లక్ష్మినారాయణతో కలసి సందర్శించి తనిఖీ చేశారు. అదేవిధంగా పిహెచ్సి పరిధిలోని లచ్యతండాలో జరుగుతున్న సార్వత్రిక వ్యాది నిరోదక కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ నాగేశ్వరరావు మాట్లాడుతూ సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. దోమల నిర్మూలన, సీజనల్ వ్యాదులపై తగిన సూచనలు, సలహాలు పాటించాలన్నారు. పరిసరాల పరిశుభ్రతతోపాటు వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలన్నారు. మురుగు కాలువలు ఉన్న ప్రదేశాల్లో ఆయిల్‌బాల్స్ వేయాలన్నారు. దోమల వలన మలేరియా, చికెన్‌గునియా, డెంగ్యూ, ఫైలేరియా వంటి వ్యాదులు ప్రబలకుండా దోమల నివారణ కోసం సర్వే నిర్వహించి యాంటీ లార్వెల్ నీటి తొట్లలో టైర్లు, కూలర్లు, ప్లాస్టిక్ కంటెయినర్లులలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ గుగులోతు రవి, సూపర్‌వైజర్ మంగమ్మ, ఏఎన్ఎం పద్మ, రాములమ్మ, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

## సిల్వర్ జూబ్లీ వాల్‌పోస్టర్ల ఆవిష్కరణ

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి టీ యుడబ్ల్యూజే (హెచ్ 143) కృషి**

**రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లెనిన్**

*ములుగు, మే 24, ప్రభాతవార్త :*

ఈ నెల 31వ తేదిన హైద్రాబాద్‌లోని నెక్లెస్ రోడ్డులోని జలవిహార్ అడిటోరియల్‌లో తెలంగాణ జర్నలిస్ట్!! ఫోరం(టీజేఎఫ్) ఆధ్వర్యంలో నిర్వహించే రజతోత్సవ వేడుకల వాల్‌పోస్టర్లను శనివారం ములుగు జిల్లా కేంద్రంలో టీయుడబ్ల్యూజే(హెచ్ 143) జర్నలిస్టు యూనియన్ నాయకులు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉపాధ్యక్షుడు బి.ఆర్. లెనిన్ హాజరై మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రం కోసం తమ యూనియన్ పనిచేస్తుందని అన్నారు. జర్నలిస్టుల హక్కులు, సమస్యలను పరిష్కరించడంలో ముందుంటామని వివరించారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటులో టీయుడబ్ల్యూజే ముఖ్య పాత్ర పోషించిందని, నాటి ఆంధ్ర పాలనలో సీఎంగా కిరణ్‌కుమార్‌రెడ్డిని రాయినిగూడెం రచ్చబండ సభలో కేయు విద్యార్థులతో కలిసి జై తెలంగాణ నినాదాలు చేసి చెప్పులు విడిచిపెట్టి హెలిక్యాప్టర్ ఎక్కించిన ఘనత ములుగు జర్నలిస్టులదని గుర్తు చేశారు. పోరాటాల గడ్డలోని జర్నలిస్టులంతా ఒకే తాటిపైకి రావాల్సిన అవసరం ఉందని తెలిపారు. 31న జరిగే రజతోత్సవ సభకు అధిక సంఖ్యలో ములుగు జిల్లా నుండి జర్నలిస్టులు తరలిరావాలని పిలుపునిచ్చారు. అనంతరం ములుగు జిల్లా నూతన హడహక్ కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. కన్వీనర్‌గా దూడబోయిన రాకేశ్‌యాదవ్, కోశాధికారిగా గాదం దేవేందర్ యాదవ్, మహిళా విభాగం కోకన్వీనర్‌గా పెండ్యాల ఇందిరాదేవి, కోకన్వీనర్లుగా చుంచు రవి, బోయినపల్లి శ్రీధర్‌రావు, పోలోజు రాంమ్మూర్తి, మాట్ల సంపత్, తోట అనిల్‌లను ఎన్నుకున్నారు. గోవిందరావుపేట మండల కోకన్వీనర్లుగా వేముల సతీశ్, గుండెబోయిన అనిల్, వెంకటాపూర్ మండల కోకన్వీనర్‌లుగా దేశిని మహేందర్‌గౌడ్, మురళీ, ఏటూరునాగారం డివిజన్ కోకన్వీనర్‌గా ఎండి. అబ్జల్‌పాషలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అడహక్ కార్యవర్గం సిల్వర్ జూబ్లీ వేడుకలతో పాటు సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని పూర్తి చేయనున్నట్లు లెనిన్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు, నర రఘువీర్, గజ్జి రాజేశ్, గున్నాల తిరుమల్‌రెడ్డి, బైకాని వేణు, కోరె అరవింద్, మనోజ్‌కుమార్, పొన్నం స్వామి, ఆవుల వెంకన్న, భిక్షపతి, హరీశ్‌గౌడ్, కెత్తె ఆనంద్‌లు పాల్గొన్నారు.



## రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 26వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మూడ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు ఇబిసి, ఇడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసం ప్రభుత్వ పథకాలు పొందుటకు ప్రభుత్వ సబ్సిడికై టి.ఎస్.ఒ.బి.ఎం.ఎం.ఎస్ వెబ్ సైట్ నందు ఆన్ లైన్ చేసుకుని ఉన్న వారిలో సిబిల్ క్రెడిట్ స్కోర్ చూసి అర్హత సాధించిన దరఖాస్తుదారులకు మండల లెవల్ కమిటీ ద్వారా జాయింట్ స్క్రీనింగ్ నిర్వహించుట ఈనెల 26వ తేదీ నుంచి 27వ తేదీ వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు హాజరుకావాలని తెలిపారు. ఈ నెల 26న తెలంగాణ గ్రామీణ బ్యాంక్ ములుగు మరియు ఎస్బిఐ ఇంచెర్ల బ్యాంక్ లలో ఖాతా కలిగిన ఇంచెంచెర్వుపల్లి, కేశవపూర్, నర్సాపూర్, పాపయ్యపల్లి, రాజేశ్వరరావుపల్లి, సింగరకుంటపల్లి, తిమ్మాపూర్ గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు, 27న యూబీఐ గణపూర్, టిజిబి వెంకటాపూర్ బ్రాంచ్ లలో ఖాతా కలిగిన నారాయణగిరిపల్లి, రామానుజపూర్, వెళ్తుర్లపల్లి, జవహర్ నగర్, లింగాపూర్, నల్లగుంట, పాలంపేట, వెంకటాపూర్ ఎల్లారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన దరఖాస్తుదారులు ఇంటర్వ్యూకు హాజరు కావాలని, బ్యాంక్ వారితో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు ఎంపిడిఓ రాజు తెలిపారు.

## ఇంటినుండి వెళ్ళిపోయిన వ్యక్తి ఆచూకీ తెలిస్తే తెలపండి

**ఎస్ఐ కె తిరుపతి రావు**

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*



వెంకటాపురం మండలం తిప్పాపురం అటవీ ప్రాంతం పెంకవాగు గ్రామానికి చెందిన మడే లక్ష్మయ్య ఇంటి నుండి వెళ్ళిపోయిన సంఘటన వెలుగులోకి వచ్చింది. పోలీస్ లు తెలిపిన వివరాలు ప్రకారం ఈ నెల ఒకటో తేదీన భార్యతో గొడవపడి ఇంటి నుండి వెళ్ళిపోయాడు. ఈ మేరకు అతని సోదరుడు మడే పాపారావు వెంకటాపురం పోలీస్ స్టేషన్లో పిర్యాదు చేశారని పోలీసులు ప్రకటనలో పేర్కొన్నారు. లక్షయ్య తరచూ మద్యం సేవిస్తూ ఇంట్లో గొడవ పడేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మయ్య ఆచూకీ తెలిసినవారు వెంటనే పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వాలని వెంకటాపురం పోలీస్ సబ్ ఇన్స్పెక్టర్ కే.తిరుపతిరావు మీడియాకు విడుదల చేసిన ప్రకటనలో ప్రజలను కోరారు. ఈ మేరకు మడే లక్ష్మయ్య సమాచారం తెలిసిన వారు 87126 70098, మరియు 8712670099 అనే సెల్ నెంబర్ లలో తెలియపరచాలని ఎస్సై కొప్పుల తిరుపతి ప్రకటనలో కోరారు.

# ముమ్మరంగావనం రోడ్డు పనులు ,,,!!

**ఎన్నో ఏండ్ల ,కళ ,ఈసారికి**

**నెరవేరిన వేళ**

**గతంలో రోడ్డులేక పూజారులు**

**అవస్థలు పడేది.,**

**వనంకు పోయెందుకు సి సి రోడ్డు.**

**మంత్రిసీతక్క కృషితొనె వనం**

**రోడ్డుకు మోక్షం.**

*తాడ్వాయి ప్రభాతవార్త (మే 23)*

లక్షలాదిమంది భక్తులు దేవతల దర్సనానికి వస్తున్నారు. నిత్యం వచ్చెభక్తులుకు శాశ్వతపనులు చేస్తున్నారు, మేడారంలోని ఇంగ్లీష్ మీడియం గురుకులం నుంచి పడిగాపురం వెల్లె ప్రదానరోడ్డు దాక వనంరోడ్డు మంజూరైంది అ వతలదేవుని గుట్ట ఉంటుంది. ఆ గుట్టనుంచి సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెలకు వచ్చెరోజు ముందు ఈగుట్టనుంచి పూజారులు కంకవనం తీసుకెల్లుతారు. సరైనరోడ్డు లేక కంకర రాళ్లమీదనుంచి అవస్థలు పడుతువెల్లేది. ఈవిషయం మంత్రిసీతక్క దృష్టికి వెల్లింది. నిధులు మంజూరిచేయడం తొ పంచాయతీ రాజ్ అదికారులు వెల్లిపనులు ప్రారంబించారు. నాలుగురోజులుగా పనులు నడుస్తున్నాయి.ఎన్నొ ఎండ్లుగా మేడారం పూజారులు గ్రామపెద్దలు ఈరోడ్డలేక ఇబ్బందులు పడుతున్నామని ఎన్నోదపాలుగా కలుక్టర్ల దృష్టికి ,ఐటిడి ఏ పీ ఓ దృష్టికీ పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబోయిన జెగ్గారావు ఆద్వర్యంలొ పూజారులు శాశ్వతంగా రోడ్డువేయాలని కోరారు ఆవిన్నపాన్ని ఈచెవితొ విని ఆచెవితొ వదిలేశారు మినిజాతర సమయంలొ ఈవియషం మంత్రి సీతక్క దృష్టికి పోయింది .పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారుముమ్మరంగావనం రోడ్డు పనులు ,,,!!ఎన్నో ఏండ్ల ,కళ ,ఈసారికి నెరవేరిన వేగతంలొ రోడ్డులేక పూజారులు అవస్థలు పడేది., వనంకు పోయెందుకు సి సి రోడ్డు. మంత్రిసీతక్క కృషితొనె వనంరోడ్డుకు మోక్షం.తాడ్వాయి ప్రభాతవార్త (మే 24)



లక్షలాదిమంది భక్తులు దేవతల దర్సనానికి వస్తున్నారు. నిత్యం వచ్చెభక్తులుకు శాశ్వతపనులు చేస్తున్నారు, మేడారంలోని ఇంగ్లీష్ మీడియం గురుకులం నుంచి పడిగాపురం వెల్లె ప్రదానరోడ్డు దాక వనంరోడ్డు మంజూరైంది అ వతలదేవుని గుట్ట ఉంటుంది. ఆ గుట్టనుంచి సమ్మక్క సారలమ్మ దేవతలు గద్దెలకు వచ్చెరోజు ముందు ఈగుట్టనుంచి పూజారులు కంకవనం తీసుకెల్లుతారు. సరైనరోడ్డు లేక కంకర రాళ్లమీదనుంచి అవస్థలు పడుతువెల్లేది. ఈవిషయం మంత్రిసీతక్క దృష్టికి వెల్లింది. నిధులు మంజూరిచేయడం తొ పంచాయతీ రాజ్ అదికారులు వెల్లిపనులు ప్రారంబించారు. నాలుగురోజులుగా పనులు నడుస్తున్నాయి.ఎన్నొ ఎండ్లుగా మేడారం పూజారులు గ్రామపెద్దలు ఈరోడ్డలేక ఇబ్బందులు పడుతున్నామని ఎన్నోదపాలుగా కలుక్టర్ల దృష్టికి ,ఐటిడి ఏ పీ ఓ దృష్టికీ పూజారుల సంఘం అద్యక్షులు సిద్దబోయిన జెగ్గారావు ఆద్వర్యంలొ పూజారులు శాశ్వతంగా రోడ్డువేయాలని కోరారు ఆవిన్నపాన్ని ఈచెవితొ విని ఆచెవితొ వదిలేశారు మినిజాతర సమయంలొ ఈవియషం మంత్రి సీతక్క దృష్టికి పోయింది .పంచాయతీరాజ్ అధికారులకు ఆదేశించారు రోడ్డుకు నిదులు మంజూరిచేస్తు వ్టనె పనులు ప్రారంభించాలని చెప్పడంతొరోడ్డును పనులు ప్రారంభించారు రోడ్డుపనులకు మోక్షం కలిగింది. రెండెండ్లకు ఒకసారీ జరిగే జాతరకు గుట్టనుంచి వనంతెచ్చే సమయంలొ గ్రామపెద్దలు, పూజారులు ఇబ్బందులు పడేది, ఇప్పుడా ఇబ్బందులు లేకుండాపోయాయి. వారంరోజులుగా ఈ వనంరోడ్డు పనులు చేస్తున్నారు, మొదటగా రోడ్డును చదునుచేరసి, ఆతర్వాత చిప్స్ చూర్ణం చల్లిదానిపై చిప్స్ కాంక్రీట్ చేస్తారు కాని ఈవనం రోడ్డును సి సి రోడ్డుగా అభివృద్ధిచేయడం ఎంతొ అదృష్టంగా బావిస్తున్నారు. కూలీలతొ పనులుసాగుతుంటె చూసినవాళ్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈవనం రోడ్డు పనులు చేయాలంటె కష్టంగా ఉఅటుంది. అయినప్పటికి కాంట్రాక్టర్ ముందుకొచ్చి పనులు చేయించడం జరుగుతుంది. కీందినుంచి గుట్టపైకి ఎక్కి కిందకు దిగాల్సి ఉంటుంది...రోడు మంజూరి మహ అదృష్టం ,,!!రోడ్డు రావడం ఎంతొ అదృష్టమని పంచాయతీరాజ్ డి ఈ దర్మెందర్ అన్నారు.ప్రభాతవార్త తొ మాట్లాడారు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి పనులు బాగూన్నాయి. రోడ్డుకు నిదులు మంజూరిచేస్తు వ్టనె పనులు ప్రారంభించాలని చెప్పడంతొరోడ్డును పనులు ప్రారంభించారు రోడ్డుపనులకు మోక్షం కలిగింది. రెండెండ్లకు ఒకసారీ జరిగే జాతరకు గుట్టనుంచి వనంతెచ్చే సమయంలొ గ్రామపెద్దలు, పూజారులు ఇబ్బందులు పడేది, ఇప్పుడా ఇబ్బందులు లేకుండాపోయాయి. వారంరోజులుగా ఈ వనంరోడ్డు పనులు చేస్తున్నారు, మొదటగా రోడ్డును చదునుచేరసి, ఆతర్వాత చిప్స్ చూర్ణం చల్లిదానిపై చిప్స్ కాంక్రీట్ చేస్తారు కాని ఈవనం రోడ్డును సి సి రోడ్డుగా అభివృద్ధిచేయడం ఎంతొ అదృష్టంగా బావిస్తున్నారు. కూలీలతొ పనులుసాగుతుంటె చూసినవాళ్లు సంతోషం వ్యక్తంచేస్తున్నారు. ఈవనం రోడ్డు పనులు చేయాలంటె కష్టంగా ఉఅటుంది. అయినప్పటికి కాంట్రాక్టర్ ముందుకొచ్చి పనులు చేయించడం జరుగుతుంది. కీందినుంచి గుట్టపైకి ఎక్కి కిందకు దిగాల్సి ఉంటుంది...రోడు మంజూరి మహ అదృష్టం ,,!!రోడ్డు రావడం ఎంతొ అదృష్టమని పంచాయతీరాజ్ డి ఈ దర్మెందర్ అన్నారు.ప్రభాతవార్త తొ మాట్లాడారు పనులు ముమ్మరంగా సాగుతున్నాయి పనులు బాగూన్నాయి.

## సైబర్ క్రైం నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**ఎస్సై మోని**

*బయ్యారం,ప్రభాత వార్త,మే 24.*

సైబర్ క్రైం నేరాల పట్ల ప్రతి ఒక్కరు అవగాహన కలిగి ఉండాలని బయ్యారం పిఎస్ఐ మోనిక అన్నారు.శనివారం మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు అంబేద్కర్ సెంటర్ లో పిఎస్ఐ మోనిక మాట్లాడుతూ సైబర్ క్రైం,వాట్సప్ లింకులను ఓపెన్ చేయవద్దన్నారు.ఫోన్ చేసి తాము అధికారులమంటూ ఎవరు ఫోన్ చేసి అడిగినా ఎలాంటి ఓటిపిలు అడిగినా, డబ్బులు ఇవ్వాలని డిమాండ్ చేసినా సైబర్ క్రైమ్ వలలో చిక్కకుండా జాగ్రత్తపడాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డిగ్రీ పరీక్షా ఫలితాల విడుదల

*ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :*



గత మార్చి నెలలో నిర్వహించిన కాకతీయ యూనివర్సిటీ డిగ్రీ ఇయర్ వైజ్ మొదటి, రెండవ, మూడవ సంవత్సరం పరీక్షల ఫలితాలను కేయూ వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్ రెడ్డి శనివారం విడుదల చేశారు. మూడు సంవత్సరాలలో 74శాతం మంది ఉత్తీర్ణత సాధించినట్టు, మరిన్ని వివరాలు విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లో చూడవచ్చు అని విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో తెలిపారు, రిజిస్ట్రార్ ఆచార్య వి. రామచంద్రం, అదనపు పరిక్షల నియంత్రణ అధికారులు డాక్టర్ ఎం. తిరుమలాదేవి, డాక్టర్ పి. వెంకటయ్య, క్యాంపు ఆఫీసర్ ఎన్. సమ్మయ్య పాల్గొన్నారు.

ఏటూర్‌నాగారం వార్త

## విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు

*దుగ్గొండి, మే 24, ప్రభాతవార్త*

విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉత్తమ ఫలితాలు వస్తాయని మండల ప్రత్యేకాధికారి సంగీతలక్ష్మి, ఎంపిడివో అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం స్ఫూర్తి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులు అధైర్య పడవద్దన్నారు. మండల విద్యాశాఖాధికారుల సహకారంతో విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రేరణ అవగాహన తరగతులు నిర్వహించారు. పదో తరగతిలో విఫలమైన విద్యార్థులు నిరుత్సాహ పడవద్దని విఫలం విజయానికి తొలిమెట్టన్నారు. వైఫల్యం అనేది మనల్ని మరింత మెరుగు పరుచుకో వడానికి ఒక అవకాశమన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల, స్నేహితుల సహకా రంతో పరీక్షలు రాసి ఉత్తీర్ణులు కావాలన్నారు. ఎంఇవో వెంకటేశ్వర్లు, రిటైర్డ్ ఎంఇవో రత్నం, హెచ్‌ఎంలు ఎలుగొండ రామస్వామి, కృష్ణమూర్తి, ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపిఎం రాజ్‌కుమార్ పాల్గొన్నారు.

## ఘనంగా పిసిసి అధ్యక్షుడి జన్మదిన వేడుకలు

*సంగెం, మే 24, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర అధికార కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, శాసన మండలి సభ్యులు బొమ్మ మహేష్‌కుమార్ జన్మదిన వేడుకలను సంగెం మండల కేంద్రంలోని గాంధీ, అంబెద్కర్ సెంటర్ ఇద్ద సంగెం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చొల్లేటి మాధవరెడ్డి ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో పండ్ల పంపిణి కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చొల్లేటి మాధవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని టిపిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ క్రమశిక్షణ రాహిత్యంతో బలోపేతం చేయడం గర్వనీయమని ఆయన కొనియాడారు. సంగెం మండలంలోని స్థానిక గ్రామ పార్టీ ఎన్నికలు నిర్వహిస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఇలా సమావేశాలు నిర్వహిస్తూ పార్టీ అధ్యక్షుల నియామకం గురించి 60 సంవత్సరాల లోపు వారు మాత్రమే అధ్యక్ష పదవికి అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పరకాల నియోజకవర్గ అధికార ప్రతినిధి జనగామ రమేష్, సంగెం మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బట్టుపల్లి రమేష్, ఎనుమాముల మార్కెట్ డైరెక్టర్ అచ్చ నాగరాజు, బానోతు నర్సింహానాయక్, సీనియర్ నాయకులు మడత కేశవులు, కందకట్ల నరహరి, విలాసాగరం వెంకటేశ్వర్లు, పులి సాంబయ్యగౌడ్, కుంటపల్లి గ్రామ అధ్యక్షుడు పెంతల ప్రతాప్‌రెడ్డి, కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు చంద్రశేఖర్,ఏపిఆర్ ఆగపాటి రాజ్‌కుమార్, మండల బీసీ సెల్ అధ్యక్షులు గోపతి రవి, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు ఎండి.పాష, నాయకులు చంద్రశేఖర్, కుందారపు శ్రీనివాస్, సంగెం మండల గ్రామ ఎస్సీ సెల్ అధ్యక్షులు మెట్టుపల్లి వంశీకృష్ణ, గుండెటి శ్రీకర్, గుండేటి రాజేష్, పి.శ్రీనివాస్, తదితర కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## భ్రూణ హత్యలను నివారించాలి

**-జిల్లా వైద్యాధికారి డాక్టర్ రవిరాథోడ్**

మహబూబాబాద్ టౌన్,మే24,(ప్రభాతవార్త):



జిల్లాలో భ్రూణహత్యలను నివారించాలని జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ అన్నారు. శనివారం జిల్లా వైద్యఆరోగ్యశాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉందని అబార్షన్స్ రేటు ఎక్కువగా ఉందన్నారు. ఫిమేల్ లింగ నిష్పత్తి తక్కువగా ఉన్న మండలాల్లో ప్రజల్లో అవగాహన కల్పిస్తామని, ఆరోగ్య సిబ్బంది ఎక్కడైనా అబార్షన్స్ జరిగితే చెప్పాలని, ఎంటిపి యాక్ట్ ప్రకారం వారిపై చట్టరిత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబర్లు డాక్టర్ జగదీశ్వర్, నగేష్, గవర్నమెంట్ ప్లీడర్, డాక్టర్ మీనాక్షి, సిడబ్ల్యూసి చైర్‌పర్సన్ డాక్టర్ నాగవాణి, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ వాహిని, కౌన్సిలర్ రమేష్, చైల్డ్ హెల్ప్‌లైన్ కోఆర్డినేటర్ వెంకటేష్, ఆరోగ్య విద్యాబోధకులు కె.వి రాజు, హెచ్ఈవో లోక్య, సబ్‌యూనిట్ ఆఫీసర్ రామకృష్ణ, అరుణ్, మనోహర్, ఎల్.డి కంప్యూటర్స్, సిసి అనిల్, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ముగిసిన ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

నర్సంపేట, మే 24, (ప్రభాతవార్త



నర్సంపేట మండలంలో బిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఉపాధ్యాయులకు జరుగుతున్న 5రోజుల వృత్యంతర శిక్షణ కార్యక్రమాలు శనివారంతో ముగుస్తున్నాయి.ఈ ముగింపు కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కె.సారయ్య పాల్గొని ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమంను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ఈ యొక్క శిక్షణ ఉపయోగించుకుని బోధనలో కొత్త మెలకువలు ఉపయోగించి విద్యార్థులు అన్ని సబ్జెక్ట్‌ల వారిగా అభ్యసన సామర్థ్యాలు సాధించే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.మరియు పాఠశాలలో విద్యార్థుల యొక్క ఎన్రోల్మెంట్ పెంచే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలని తద్వారా ప్రభుత్వ పాఠశాలల యొక్క అభివృద్ధికి తోడ్పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట మండల ఎంఈఓ కె.సారయ్య, సెంటర్ ఇంచార్జ్ ఐలయ్య, రిసోర్స్ పర్సన్ మరియు ఎంఆర్‌సి స్టాఫ్ పాల్గొన్నారు.

## రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు

నల్లబెల్లి, మే 24, (ప్రభాతవార్త



నల్లబెల్లి మండల రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు అందుబాటులో ఉన్నట్లు మండల వ్యవసాయ అధికారి బన్న రజిత తెలిపారు.ఈ సందర్భంగా శనివారం ఆమె మాట్లాడుతూ రైతులు వ్యవసాయ సాగులో భూసారం పెరగడానికి పచ్చి రొట్టెలా ఉపయోగపడే జీలుగ విత్తనాలు రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై ఆగ్రోస్ ద్వారా అందజేస్తుందని ఆమె అన్నదాతలకు తెలిపారు.30 కిలోల జీలుగుగా బస్తా ధర రూ.2137:50పైసలుగా ప్రభుత్వం నిర్ణయించిందని రైతులు వారికి సంబంధించిన పట్టేదారు పాస్ పుస్తకం,ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలను ఆయా సెంటర్లలో సమర్పించి విత్తనాలు కొనుగోలు చేసుకోవాలని ఆమె కోరారు.అనంతరం పచ్చి రొట్టె జీలుగా మారడం వల్ల కలిగే ఉపయోగాలను రైతులకు అవగాహన కల్పించారు.పచ్చి రొట్టె విధానం ద్వారా రసాయన ఎరువుల వినియోగం తగ్గుతుందని అదేవిధంగా ఖర్చు తగ్గుతుంది అన్నారు.రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగపరచుకోవాలని ఆమె కోరారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన తాడు నాయకులు

దుగ్గొండి, మే 24, (ప్రభాతవార్త



మండలంలోని దేశాయిపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ యాట రవిముదిరాజ్ అనారోగ్యంతో శనివారం మృతిచెందారు. మృతుడి పార్థీవ దేహానికి తాడు దుగ్గొండి మండల గౌరవ సలహాదారుడు మోడెం విద్యాసాగర్ పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత బస్సు పాస్ వలన ఆటో డ్రైవర్ల గిరాకులు లేక ఆర్థికంగా కుటుంబం నిలదొక్కుకోలేక మానసికంగా కృంగిపోయి అనారోగ్యంతో బాధపడుతున్నారన్నారు. మృతుడి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారన్నారు. ఈ పరామర్శలో తాడు మండల శాఖ అధ్యక్షుడు బూర రామకృష్ణ, మండల కార్యదర్శి రాజు, తాడు నాయకులు తెప్ప శంకర్, బొంత శ్రీనివాస్, బొంత రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన మెపా

ఖానాపురం, మే 24, (ప్రభాతవార్త



ఇటీవల కాలంలో వరంగల్ జిల్లా ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామానికి చెందిన సార సాంబయ్య సరిత ముదిరాజ్‌ల పూరి గుడిసె అనుమానాస్పద రీతిలో దగ్ధం అవడం జరిగింది.విషయం తెలుసుకున్న మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ తెలంగాణ) వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, డివిజన్ నాయకులు పెండ్యాల యాదగిరి, ఖానాపూర్ మండల అధ్యక్షులు యాట రవి కుమార్‌ల ఆధ్వర్యంలో 23,350 రూపాయల ఆర్థిక సాయంను మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్,రాష్ట్ర జిల్లా కమిటీ సభ్యుల చేతుల మీదుగా అందించారు.అనంతరం మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ ప్రతి పేద కుటుంబానికి మెపా ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందని,విద్య,ఉద్యోగ సాధికారత కోసం కృషి చేస్తుందని,అందులో భాగమే అశోక్‌నగర్ గ్రామ ముదిరాజ్ ముద్దుబిడ్డ సార సాంబయ్య సరిత కుటుంబానికి అండదండగా ఉంటుందని వారి పిల్లలు కావ్య, శ్రావ్య, విద్య కోసం సాయ సహకారాలు అందిస్తుందని అన్నారు.ఈ కార్యక్రమంలో మెపా ఖానాపూర్ మండల అధ్యక్షులు యాట రవికుమార్, వరంగల్ జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, రాష్ట్ర కార్యదర్శి దండు చిరంజీవి, సింగారపు రామకృష్ణ, చిలకలపల్లి మహేందర్, అశోక్‌నగర్ ముదిరాజ్‌లు మొద్దు సాంబయ్య, కుంట నరేష్, జినుకల సారంగం, గొర్రె రమేష్, బయ్య వెంకన్న, పోలు రమేష్, కుంట శ్రీనివాస్, కలవేణి ముకేష్, దుస్స సందీప్, మొలకల మహేందర్, అన్నెబోయిన గణేష్ ముదిరాజ్‌లతో పాటు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## పాత్రికేయుడికి మెపా సంఘ బాధ్యుల పరామర్శ

చెన్నారావుపేట, మే 24, (ప్రభాతవార్త

మండల కేంద్రం చెన్నారావుపేటలో పాత్రికేయుడు పిట్టల కుమారస్వామిని మెపా సంఘ బాధ్యులు పరామర్శించారు. నర్సంపేటలో పనిచేసే దినపత్రిక పాత్రికేయుడు కుమారస్వామి తల్లి పిట్టల విజయ అనారోగ్యంతో బాధపడుతూ శనివారం ఉదయం మృతిచెందింది. ఈ మేరకు మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. అలాగే వివిధ పార్టీలకు చెందిన నాయకులు సైతం పాత్రికేయున్ని పరామర్శించారు. వీరి వెంట జిల్లా అధ్యక్షులు తాళ్ళ రవీందర్, ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ, తెలుకలపల్లి మహేందర్, గొర్రె రమేష్, పొన్నం రాజు, పెండ్యాల యాదగిరి, కుమారస్వామితో పాటు గ్రామానికి చెందిన ముదిరాజ్ కుల పెద్దలు, నాయకులు ఉన్నారు.

## విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు కృషి చేయాలి

చెన్నారావుపేట, మే 24, (ప్రభాతవార్త



ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని మండల విద్యాశాఖాధికారిని బైరి సరళ అన్నారు. మండలంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు వృత్యంతర శిక్షణ కార్యక్రమాలను జయముఖి ఇంజనీరింగ్ కాలేజీలో మండల విద్యాశాఖ అధికారిణి బైరి సరళ నిర్వహించడం జరుగుతుంది. ఈ శిక్షణ కార్యక్రమాలు నేటితో ముగింపు కాగా ఈ సందర్భంగా ఎంఇవో మాట్లాడుతూ ఉపాధ్యాయులు వృత్తి పరమైన నైపుణ్యాలను పెంపొందించుకొని విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలన్నారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలతో విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్‌లు సునీత, రవి, సుభాష్, కొమురయ్య, వెంకన్న, రవి, సత్యనారాయణ, విజేందర్‌రావు, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవీందర్‌రెడ్డి, కట్టస్వామి, సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్, నరసింహారెడ్డి, విజయలక్ష్మి, భాస్కర్, ఉపాధ్యాయులు ఎంఆర్‌సి సిబ్బంది, సిఆర్పిలు, ఐఈఆర్పిలు తదితరులు పాల్గొన్నారు.

## సొసైటి మాజీ చైర్మన్ మృతి పట్ల పలువురు సంతాపం

చెన్నారావుపేట, మే 24, (ప్రభాతవార్త



చెన్నారావుపేట సొసైటి మాజీ చైర్మన్ ముద్దసాని సత్యనారాయణరెడ్డి మృతిపట్ల పలువురు సంతాపం వ్యక్తం చేశారు. సొసైటి మాజీ చైర్మన్ శుక్రవారం మృతిచెందిన విషయం తెలిసిందే. ఈ మేరకు ఆయన స్వగ్రామం నెక్కొండ మండలం ముదిగొండలో దహన సంస్కారాలు చేపట్టారు. ఈ మేరకు నర్సంపేట మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ గ్రామానికి చేరుకొని మృతదేహంపై పూలమాల వేసి ఆయన మృతిపట్ల సంతాపం తెలుపుతూ కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట జిల్లా ప్రధాన కార్యదర్శి మోగిళి వెంకటరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్యగౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దెన రమేష్, మండల ఉపాధ్యక్షుడు రమేష్‌యాదవ్, మంచాల సదయ్య, కిసాన్‌సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు మధుసూదన్‌రెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షుడు తాళ్లపల్లి నర్సయ్యగౌడ్, యూత్ అధ్యక్షుడు బండి హరీష్, మాధవరెడ్డి, ఈర్యనాయక్ తదితరులు ఉన్నారు.

**-బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో....:** కాగా మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ చైర్మన్ మృతిపట్ల దిగ్భాంతిని వ్యక్తం చేశారు. ఈ మేరకు ఓడిసీఎంఎస్ చైర్మన్ రామస్వామినాయక్, సొసైటి చైర్మన్‌లు చెట్టుపెల్లి మురళీధర్‌రావు, సుకినె రాజేశ్వర్‌రావు, మాజీ జడ్పిటిసి పత్తినాయక్, మాజీ మండల నాయకుడు బాల్నె వెంకన్న, వైస్ చైర్మన్ చింతకింది వంశీలు ఆయన మృతదేహానికి పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మాజీ ప్రజాప్రతినిధులు ఉన్నారు. అలాగే సొసైటి పాలకవర్గ సభ్యులతో పాటు సీఈవో చిట్టె రవి, సిబ్బంది గ్రామానికి చేరుకొని మాజీ చైర్మన్ మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలే ఎజెండాగా సిపిఐ నిత్యం పోరాటాలు

గార్ల, మే24 (ప్రభాతవార్త):

ఓట్లు సీట్లతో సంబంధం లేకుండా నిత్యం ప్రజల మధ్యనే తిరుగుతూ ప్రజాసమస్యలే ఎజెండాగా చేసుకొని వాటి పరిష్కారం కోసం సిపిఐ నిత్యం పోరాటాలు చేస్తుందని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. మండల పరిధి రాంపురం గ్రామంలో సింగు రమేష్ అధ్యక్షతన జరిగిన గ్రామశాఖ మహాసభలో ఆయన మండల కార్యదర్శి జంపాల వెంకన్నతో కలిసి పాల్గొని మాట్లాడారు. ప్రజా ఉద్యమాలే ఊపిరిగా 100సంవత్సరాలుగా సిపిఐ ప్రజలకు అండగా నిలుస్తు అలుపెరగని పోరాటాలు చేస్తుందన్నారు. దున్నేవాడికి భూమి కావాలని, శ్రమదోపిడికి వ్యతిరేకంగా బడుగు బలహీన వర్గాల ప్రజలను ఏకంచేసి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి సిపిఐ నాయకత్వం వహించిందన్నారు. అనంతరరం గ్రామశాఖ కమిటిని ఏకగ్రీవం చేసినట్లు తెలిపారు. గ్రామశాఖ కార్యదర్శిగా సిరిమర్తి నాగరాజు, సహాయ కార్యదర్శిగా గుండా ఉపేందర్‌రెడ్డి, కమిటి సభ్యులుగా 11మందిని ఎంపిక చేయడం జరిగిందని ఆయన పెర్కోన్నారు. దార్ల నాగేష్, బాషఖంగు వీరస్వామి, పాపారావు, శ్రీరాములు, శ్రీను, నవీన్, ఎల్లయ్య, అమృతమ్మ, రోజా, సామ్రాజ్యం, ప్రభాకర్, భిక్షపతి, తదితరులున్నారు.

# గుంతలను పూడ్చిన ట్రాఫిక్ పోలీసులు

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

నగరంలోని గుంతలు పడ్డ రోడ్లపై ద్విచక్ర వాహనదారులు అదుపుతప్పి పడి గాయాలపాలవుతున్నారని గ్రహించిన ట్రాఫిక్ పోలీసులు తమ



ఔదార్యం చూపారు. శనివారం హనుమకొండ అదాలత్ జంక్షన్లో రోడ్లపై గుంతలు పూడ్చిన కాజీపేట ట్రాఫిక్ పోలీసులు శనివారం రోడ్లపై గుంతలు పూడ్చారు. కాజీపేట ఎస్సై రావెళ్ల రామారావు తన ట్రాఫిక్ సిబ్బంది తో కలిసి రెడీమిక్స్ వాహనాన్ని తెప్పించి కంకర పోయించి వారే స్వయంగా రోడ్లు పూ డిపించినారు కానిస్టేబుల్ పరమేష్ అటుగా వెళుతున్న రెడీమిక్స్ బండిని ఆపి కంకర పోయించినందుకు రోడ్డు బాగు చేయించినందుకు ప్రజలు ట్రాఫిక్ పోలీసులను అభినందించినారు ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ పరమేష్ తో పాటు హోంగార్డ్ కుమారస్వామి కృష్ణంరాజు డ్రైవర్ మురళి పాల్గొన్నారు.

# ఎం సి ఆర్ సి ఎన్నికల నోటిఫికేషన్

## జూన్ 26న ఐదు స్థానాలకు ఎన్నికలు

*భీమదేవరపల్లి మే 24 ప్రభాతవార్త:*

భారతదేశంలోనే ప్రసిద్ధిగాంచినఎం సి ఆర్ సి ఐదు స్థానాలకు ఎన్నికల నోటిఫికేషన్ ఎన్నికల అధికారి కోదండరాములు విడుదల చేశారు. శనివారం రోజున ఎంసీఆర్సీ ప్రధాన కార్యాలయంలో ఎన్నికల నోటిఫికేషన్ విడుదల చేసిన అనంతరం వారు మాట్లాడుతూ ముల్కనూర్ సహకార గ్రామీణ పరపతి మార్కెటింగ్ సొసైటీ లిమిటెడ్ మ్యాక్స్ చట్ట ప్రకారం ప్రతి




20 నెలలకు ఒకసారి ఐదు స్థానాలకు సంఘ సభ్యులు ఎన్నికల్లో పాల్గొని డైరెక్టర్లుగా ఎన్నుకోబడతారని అన్నారు. వచ్చే నెల జూన్ 20న 15 నియోజకవర్గస్థానాల్లో 1,2,5,9,15, రిజర్వేషన్ల ప్రకారం1 నియోజకవర్గ స్థానం జనరల్ అభ్యర్థులకు, 2వ నియోజకవర్గ స్థానం షెడ్యూల్డ్ క్యాస్ట్, 5వ నియోజవర్గ స్థానం జనరల్ అభ్యర్థి 9 వ నియోజకవర్గస్థానం జనరల్ అభ్యర్థి, 15 వా నియోజకవర్గస్థానం మహిళలకు కేటాయించినట్టు తెలిపారు. ఈనెల వచ్చేనెల 16న నామినేషన్ల స్వీకరణ 17న పరిశీలన 18న ఉపసంహరణ, పోలింగ్ గుర్తులు , గుర్తింపు, ఏకగ్రీవం, వచ్చేనెల 26న పోలింగ్ జరిగితే 27న మధ్యాహ్నం రెండు గంటల తర్వాతఫలితాల విడుదల చేస్తామని వచ్చే నెల 30న అధ్యక్ష ఉపాధ్యక్ష పదవులను ఎన్నుకోవడం జరుగుతుందని ఎన్నికల్లో 5 నియోజకవర్గ స్థానాలకు 2450 ఓటర్లు ఓటు వేస్తారనితెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎన్నికల అధికారి ఎం రామ్ రెడ్డి అసిస్టెంట్ రిజిస్టార్ కే రవీందర్, పాల్గొన్నారు

# సీనియర్ రిపోర్టర్ కుటుంబాన్ని పరామర్శించిన జెఎస్ఆర్

*భీమదేవరపల్లి మే 24 ప్రభాతవార్త:*

భీమదేవరపల్లి సీనియర్ రిపోర్టర్ కరుణాకర్ కుటుంబాన్ని బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ నెంబర్ జొన్నపరెడ్డి సురేందర్ రెడ్డి పరామర్శించారు. ఇటీవల మృతి చెందిన సీనియర్ రిపోర్టర్ పులుగు కరుణాకర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి మృతి చెందిన కారణాలు తెలుసుకొని కుటుంబాన్ని పరామర్శించి అనంతరం రాష్ట్ర బిజెపి నేత జొన్నపరెడ్డి మాట్లాడుతూ "వార్త "సంస్థలో సుదీర్ఘకాలం పనిచేసి ప్రజా సమస్యలపై గుర్తిండి పోయే వార్తలు రాసి వార్త యాజమాన్యంతో మన్ననలు పొందిఅనారోగ్య కారణాల చేత జర్నలిజాన్ని వదిలేసి బిజెపిలో చేరి సుదీర్ఘంగా సేవలందించి, సేవా దృక్పథం కలిగిన మంచి మనసున్న నాయకుడిని, బిజెపి కోల్పోయిందని తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ గౌడ్ సీనియర్ నాయకులు బిక్షపతి ఐలయ్య శ్యామ్ సాయి తేజ అజిత్ అక్షయ్ తదితరులు పాల్గొన్నారు



# ఎల్కతుర్తి ఎస్ఐ ని మర్యాద పూర్వంగా కలిసిన వెంకన్న మాదిగ.

*.ప్రభాత వార్త ఎల్కతుర్తి*

మండల కేంద్రంలో స్థానిక ఎస్సై ప్రవీణ్ కుమార్ ను మర్య



దపూర్వకంగా కలిసిన ఎమ్మార్పీఎస్ జాతీయ కార్యదర్శి వెంకన్న మాదిగ వారినీ శాలువాతో సన్మానించి ఘనంగా సత్కరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సై ఆకెనపల్లి ప్రవీణ్ కుమార్ శ్రమజీవి సౌమ్యుడు అని కొనియాడుతూ ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సాతురి కోమల తో పాటు తాళ్లపల్లి రవీందర్ పాల్గొన్నారు....

# సరస్వతి పుష్కరాలలో బీజేపీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

శనివారం కాళేశ్వర ముక్తేశ్వర క్షేత్రంలోని త్రివేణి సంగమం వద్ద పవిత్ర సరస్వతి పుష్కర మహోత్సవంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ కుటుంబ సమేతంగా పాల్గొని గోదావరి ప్రాణహిత నదుల



అంతర్వాహిని సరస్వతి నదిలో పుణ్య స్నానాలు ఆచరించి దేవి మహా సరస్వతి అమ్మవారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది. సరస్వతీ నదీ తల్లిని ప్రార్థించి, సమాజ శ్రేయస్సు, ప్రజల ఆరోగ్యం, దేశాభివృద్ధి కోసం మనస్పూర్తిగా ప్రార్థనలు చేశారు. అలాగే కాళేశ్వర ముక్తీశ్వర స్వామి కటాక్షం ప్రతి కుటుంబంపై ప్రసరించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా వారు సరస్వతీ పుష్కరాలలో పాల్గొనడం ఒక పుణ్యసంధర్భం. నదిలో స్నానం చేయడం ద్వారా ప్రత్యేక పుణ్యఫలం లభిస్తుందని నమ్ముతారని, ఇది భౌతిక, ఆధ్యాత్మిక శుద్ధిని తీసుకొస్తుందని తెలిపారు. అలాగే శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది, అనంతరం వేదపండితులు మంత్రోచ్ఛారణలతో ఆశీర్వదించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.




# బల్దియా అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక తయారు చేయండి

## జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ఎన్ డి డి బి వారి సహకారం తోసమగ్ర ప్రణాళిక డి పి ఆర్ సిద్ధం చేయాలని జిడబ్ల్యూఎంసీ కమిషనర్ డాక్టర్ అశ్విని తానాజీ వాఖేడే అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో మెప్మా, సెర్ప్



అధికారులతో పాల డైరీ మార్కెటింగ్, రాజీవ్ యువ వికాసం పురోగతి పై అధికారులతో కమిషనర్ సమీక్షి ంచారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ పరకాల నియోజక వర్గ పరిధి లోని దామెర, వంచనగిరి లలో డైరీ ఏర్పాటు చేస్తున్న తరుణం లో మెప్మా విభాగం నుండి సర్వే చేయడం జరిగిందని, సెర్ఫ్ వారు డైరీ ఏర్పాటు చేస్తే మెప్మా నుండి ఎస్ హెచ్ జీ సభ్యులు మార్కెటింగ్ చేయాల్సి ఉంటుందని, దీనికిగాను నేషనల్ డైరీ డెవలప్మెంట్ బోర్డు, డి ఆర్ డి ఏ వారి సహకారంతో సమగ్ర ప్రణాళిక డి పి ఆర్ సిద్ధం చేయాలని అన్నారు. రాజీవ్ యువ వికాస పథక పురోగతి సమీక్షి ంచి వేగవంతంగా ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ సమీక్షలో హన్మకొండ డిఆర్డీఓ మెనూ శ్రీను, ఉప కమిషనర్ రాజేశ్వర్, మెప్మా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పారదర్శకంగా ఎంపిక చేయాలి!!

**కేటాయింపు తక్కువ ప్రచారం ఎక్కు!!**

**పార్టీలకతీతంగా పేదలకు న్యాయం చేయాలి!!**

**మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ బండి సారంగపాణి**

*పరకాల మే 24 (ప్రభాత వార్త)*

ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులను పాదర్శకంగా ఎంపిక చేయాలని పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బండి సారంగపాణి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం హడావుడి చేస్తుందని ఆరోపించారు. నిజమైన పేదలను గుర్తించి వారికి న్యాయం చేయాలని కోరారు. పరకాల మున్సిపాలిటీలో ఇందిరమ్మ ఇండ్లు ఇస్తామంటూ ఆర్భాటం చేస్తున్నారు తప్ప ఇవ్వడం లేదని విమర్శించారు. లబ్దిదారుల కేటాయింపు తక్కువ ప్రచారం ఎక్కువ చేసుకుంటున్నారని ఆరోపించారు. పరకాల మున్సిపాలిటీలో వార్డుకు కనీసం 20 మందిని లబ్దిదారులను ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. కానీ ఇందిరమ్మ ఇండ్ల పేరుతో కేవలం 5 లేదా 6 మందిని ఎంపిక చేసి కాంగ్రెస్ నాయకులు ప్రచారం చేసుకోవడం దారుణమన్నారు. పార్టీలకతీతంగా ఖాళీ స్థలం ఉన్న లబ్దిదారులందరికీ ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని డిమాండ్ చేశారు.



లబ్దిదారుల ఎంపిక విషయం పట్ల అధికారులు పారదర్శకంగా పనిచేయాలని కోరారు. లబ్దిదారుల విషయంలో కేవలం కాంగ్రెస్ నాయకులు సంబంధించిన వారిని ఎంపిక చేయడం సరికాదన్నారు. ఇందిమ్మ ఇండ్ల నిర్మాణానికి రూ. 5 లక్షలు కాకుండా రూ. 25 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లబ్దిదారులకు దశలవారీగా కాకుండా ఒకేసారి డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

# జనగామ వార్త



## కొనసాగుతున్న ఇంటర్ అడ్వాన్స్ సప్లిమెంటరీ పరీక్షలు

*జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :*

ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలు మూడవ రోజు ప్రశాంతంగా కొనసాగాయని డీఐఈవో కె.జితేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం ఉదయం మొదటి సంవత్సరం జనరల్, ఒకేషనల్ పరీక్షలకు మొత్తం 1762మంది విద్యార్థులకు గాను 86మంది విద్యార్థులు పరీక్షకు గైర్హాజరు కాగా, 1676మంది విద్యార్థులు హాజరయ్యారని తెలిపారు. అదేవిధంగా మధ్యాహ్నం రెండో సంవత్సరం విద్యార్థుల పరీక్షకు మొత్తం 570మంది విద్యార్థులకు గాను 34మంది విద్యార్థులు గైర్హాజరు కాగా, 536మంది విద్యార్థులు హాజరయ్యారన్నారు. శనివారం జరిగిన పరీక్షా కేంద్రాలలో ఫ్లయింగ్ స్క్వాడ్ జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్ పరీక్ష కేంద్రాలను సందర్శించారని, డెక్ సభ్యులు కొడకండ్ల పరీక్ష కేంద్రాలను సందర్శించారన్నారు. డీఈసీ సభ్యులు జనగామలోని పరీక్ష కేంద్రంతోపాటు కొడకండ్ల లోని పరీక్ష కేంద్రాలు సందర్శించి పరిశీలించినట్లు తెలిపారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యా శాఖ అధికారి కె.జితేందర్‌రెడ్డి జనగామలోని పరీక్ష కేంద్రాలను సందర్శించినట్లు తెలియచేశారు.

## రజతోత్సవాలను విజయవంతం చేయాలి

**- టీజెఎఫ్ పోస్టర్లను ఆవిష్కరించిన జర్నలిస్టు నాయకులు**

*జనగామ టౌన్, మే 24 ప్రభాతవార్త :*

ఈనెల 31వ తేదీన హైదరాబాద్‌లోని జలవిహార్‌లో నిర్వహించనున్న తెలంగాణ జర్నలిస్టుల ఫోరం రజతోత్సవాలకు జర్నలిస్టులు అధికసంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని టీయుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా



సెక్రటరీ జాల రమేష్ కోరారు. శనివారం జనగామ జిల్లాకేంద్రంలోని బతుకమ్మకుంటలో రజతోత్సవ ఉత్సవాలకు సంబంధించిన పోస్టర్లను సీనియర్ జర్నలిస్టులు కన్నా పరశురాములు, నరహరి అనిల్‌కుమార్‌లతో కలిసి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చౌదరిపల్లి ఉపేందర్, పట్టుపల్లి రేవంత్, జంపాల శ్రీనివాస్, విద్యమారి రాజు, తౌటి గణేష్, బొల్లం యూసఫ్, కన్నారపు శివశంకర్, గోపగాని వినయ్, తాడిచెట్టు సుధాకర్, ఎండి.బాబా, మంగశంకర్, మరేడి వినయ్, చెన్నోజు సాహిత్‌కుమార్, మాచర్ల ఆశిష్, పోతర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రతీరైతు అప్లై చేసుకోవాలి

*బచ్చన్నపేట, మే24 ప్రభాతవార్త:*

కిసాన్ క్రెడిట్‌కార్డ్ ప్రతి రైతుకు అప్లై చేసుకోవాలి అని బిజెపి మండల అధ్యక్షుడు బంగారు మహేష్ అన్నారు. మాట్లాడుతూ దేశానికి జవాన్ ఎంతనో రైతు అంతే అని మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ తీసుకురావడం ఎంతో సంతోషకరంగా ఉన్నదన్నారు. జై కిసాన్ దేశంలో ప్రతీరైతును గుర్తించి దేశానికే ఒక వెన్నుముక రైతుఅని, దేశంమొత్తం ప్రతీరైతు కిసాన్ క్రెడిట్ కార్డు తీసుకోవాలన్నారు. దేశంలో



ఫసల్ బీమాయోజన పంట నష్టపోయిన రైతులకు సబ్సిడీ అందే విధంగా, ఎరువులకు విత్తనాలకు, పురుగు మందులకు సబ్సిడీ వచ్చే విధంగా ఈ కిసాన్ క్రెడిట్ కార్డ్ ప్రతిరైతుకు ఉపయోగపడుతుందని, మన ప్రధానమంత్రి నరేంద్ర మోడీ రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దీనిని ప్రతీరైతు వినియోగించుకోవాలని కోరుతున్నామన్నారు.

## విద్యుత్‌లైన్ పరిశీలించిన విద్యుత్ అధికారులు

**- లైన్‌షిఫ్టింగ్‌కు పదిలక్షలు ఖర్చువస్తుంది**

**- జిల్లా విద్యుత్ అధికారి వేణుగోపాల్**

*బచ్చన్నపేట, మే 24 ప్రభాతవార్త :*

ఇళ్లపైగల విద్యుత్ తీగల ప్రమాదంతో యువకుడు మృతి చెందిన విషయంపై ట్రాన్స్కో అధికారులు బచ్చన్నపేట, గోపాల్ నగర్ ఇళ్లపై గల 11కేవీ విద్యుత్తు లైన్ తీగలను జిల్లా ట్రాన్స్కో అధికారి వేణుగోపాల్, ఏఈ రాజకుమార్ విద్యుత్ సిబ్బందితో కలిసి శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రాన్స్కో జిల్లా అధికారి వేణుగోపాల్ మాట్లాడుతూ బచ్చన్నపేట, గోపాల్‌నగర్‌లో గత 18ఏళ్ల క్రితం 11కేవీ విద్యుత్తు లైన్ వేయడం జరిగిందని, అప్పుడు విద్యుత్ పోళ్ల వద్ద ఇల్లు నిర్మించలేదని, పానాది ఉండేదన్నారు. అట్టి పానాదిని కొందరు వదులుకొని ఇల్లు నిర్మించగా మరికొందరు కబ్జా చేసి తీగల కిందనే ఇల్లు నిర్మించారన్నారు. విద్యుత్ తీగల కింద ఇల్లు నిర్మించడంపై స్థానిక గ్రామపంచాయతీ పరిమిషన్ ఇవ్వడమే పెద్ద తప్పు అన్నారు. ప్రమాదం అని తెలిసి కూడా ఇల్లునిర్మించడం జరిగిందన్నారు. ప్రస్తుతం ప్రమాదకరంగా మారిన విద్యుత్తు లైన్‌లను షిఫ్ట్ చేయాలంటే 29 విద్యుత్ పోళ్లు, లైన్ తీగలకు దాదాపు 10లక్షల ఖర్చు అవుతుందన్నారు. దీనిపై ఎస్టిమేట్ కాపీ ఇస్తామని ఎమ్మెల్యే లేదా ఎంపీ నిధులు సీడిఎఫ్ ఫండ్ నుండి చెల్లించినట్లయితే ప్రధానరహదారి గుండా విద్యుత్తు లైను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. ఇందుకు కాలనీవాసులు ఎంత తొందరగా షిఫ్ట్‌లైన్ కోసం డీడీ చెల్లించినట్లయితే అంత తొందరగా పనులు పూర్తిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ లైన్మెన్ జలంధర్‌రెడ్డి, సిబ్బంది ప్రవీణ్, బచ్చన్నపేట గోపాల్‌నగర్ బాధిత కాలనీవాసులు పలువురు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇల్లు లబ్దిదారుల హర్షం

*తరిగొప్పుల, మే 24 ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకంలో ప్రతీమండలానికి ఒక్కపైలెట్ గ్రామంగా ఎంపిక కాబడిన వాచ్యతండ గ్రామపంచాయతీలో మొత్తం ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు 69 ఉండగా, ఇందులో ఇప్పటివరకు 51 ఇల్లు మార్కౌట్ ఇచ్చారు. ఇందులో 32 ఇల్లు బేస్మెంట్ లెవల్ పూర్తికాగా, రూమ్ లెవెల్ పనులు 10ఇల్లు పూర్తయ్యాయి. జనగామ జిల్లాలో మొట్టమొదటి ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులైన వాచ్యతండా భూక్య అంబిక స్లాబ్ పూర్తి చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారురాలు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు రావడం చాలా సంతోషంగా ఉన్నదని, గతంలో మాకు ఇల్లులేక చాలా ఇబ్బందులు పడ్డామని, ఈ ప్రభుత్వానికి మేము ఎంతో రుణపడి ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తరిగొప్పుల మండల ఎంపీడీవో ఆలేటి దేవేందర్ రెడ్డి, వాచ్యతండా పంచాయతీ కార్యదర్శి భూక్యాలింగం, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య భాస్కర్ నాయక్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు బానోతు భాష, మూడవత్ వెంకటేష్, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## ఘనంగా టిపిసిసి అధ్యక్షుని జన్మదిన వేడుకలు

*నర్మెట, మే 24 ప్రభాతవార్త :*

నర్మెట మండలకేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జనగామ జిల్లా అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆదేశానుసారం టిపిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలను శనివారం కాంగ్రెస్‌పార్టీ మండలశాఖ అధ్యక్షుడు రాజబోయన లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్మెట గ్రామశాఖ అధ్యక్షుడు ప్రజ్ఞాపురం శ్రీధర్, పిఏసిఎస్ డైరెక్టర్ కూకట్ల చంద్రమోళి, చేర్యాల వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ ఏసర్ల అంజయ్య కిషన్ సెల్ మండల శాఖ అధ్యక్షుడు చెవుల పరుశరాములు, అధికార ప్రతినిధి బైరగొని అంజయ్య, మండల సలహాదారు వంగ భూపాల్‌రెడ్డి, సోషల్ మీడియా కన్వీనర్ బుర్ర రాజు గౌడ్, జిల్లా సహాయ కార్యదర్శి వలబోజు శ్రీనివాస్, ఎస్టీసెల్ మండలశాఖ అధ్యక్షుడు నునావత్ రాజకుమార్, యూత్ మండలఅధ్యక్షుడు బుర్ర నరేష్ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు ఆంగోత్ రవి, జిల్లా మండల నాయకులు సారాబు మధు, అంజయ్య తిరుపతి గోల్కొండ అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు ఎన్ఎస్‌యుఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రజాసంపద కార్పోరేట్‌కు దోచిపెడుతున్న మోడీ ప్రభుత్వం

*బచ్చన్నపేట, మే 24 ప్రభాతవార్త :*

నరేంద్ర మోడీ ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో అటవీ సంపదను ఆదాని అంబానీలకు అప్ప చెప్పడం కోసం నిరుపేదలైన ఆదివాసి గిరిజనులను ఎన్కౌంటర్ పేరుతో చంపుతూ అటవీ భూములను కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగమేనని ఈ ఆపరేషన్ కగార్ అని, వెంటనే ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని సిపిఎం జనగామ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రాపర్తి రాజు అన్నారు. శనివారం రోజున సిపిఎం బచ్చన్నపేట మండల కమిటీ ఆధ్వర్యంలో పార్టీ సభ్యులకు రాజకీయ శిక్షణ తరగతులను బచ్చన్నపేటలోని పాత సినిమా థియేటర్ హాల్లో నిర్వహించారు. శిక్షణ తరగతులకు మినలాపురం ఎల్లయ్య ప్రిన్సిపాల్‌గా వ్యవహరించగా రాపర్తి రాజు జాతీయ అంతర్జాతీయ పరిస్థితులపై క్లాస్ బోధించారు. ఈ సందర్భంగా రాజు



మాట్లాడుతూ దేశంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం పెట్టుబడిదారులకు అనుకూలమైన ఆర్థిక విధానాలను అమలు చేస్తూ పేదప్రజలపై మొదలైన పావురాలు వేస్తూ ప్రజలను ఇబ్బందులు గురిచేస్తుందన్నారు. దేశ సంపద పకృతి వనరులు ప్రభుత్వంగ సంస్థలను సంపద సృష్టికర్తలైన కార్మికులు కర్షకులను స్వదేశీ విదేశీ కార్పొరేట్లకు తాకట్టుపెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సాంబరాజు యాదగిరి, సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్, మండల కమిటీ సభ్యులు రావుల రవీందర్‌రెడ్డి, బండ కింది బాలనారాయణ, అన్నబోయిన రాజు, పర్వతం నర్సింలు, తాడెం రాములు, ఇంజఎల్లయ్య, భైరగోనిబలరాములు, రామగళ్ళ అశోక్, ఎడబోయిన రవిందర్‌రెడ్డి, గంధమల్ల మనీ, క్రరె రాములు తదితరులు పాల్గొన్నారు.

# 26బీసీ కులాలను తిరిగి చేర్చే విషయాన్ని బీసీ కమిషన్ పునరాలోచించాలి

## -జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని 26 బీసీ కులాలను తెలంగాణ బీసీ కులాల జాబితా నుండి తొలగించడం జరిగిందని కులాలను మళ్లీ బీసీ జాబితాలో చేర్చాలనే బీసీ కమిషన్ తీసుకున్న నిర్ణయంపై నర్సంపేట పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘం నియోజకవర్గ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ మాట్లాడుతూ 2014 కంటే ముందు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కాలానుగుణంగా ఆమోదించినటువంటి రాష్ట్ర వెనుకబడిన తరగతుల జాబితాలో 138 కులాలు



సామాజిక వర్గాలు ఉన్నాయని అన్నారు. అయితే 2014 ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టం(2014లోని 6వ కేంద్ర చట్టం)కింద లభ్యమైన అధికారాలను పురస్కరించుకొని వో.ఎంఎస్ నెంబర్ 3, 2014 ద్వారా తెలంగాణ రాష్ట్రం కోసం 112 కులాల సామాజిక వర్గాల జాబితాను వెనుకబడిన తరగతులుగా స్వీకరించడం జరిగిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వెనుకబడిన తరగతుల జాబితాలో ఉన్నటువంటి 26 కులాలను తొలగించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు జీజుల సాగర్, జిల్లా కార్యదర్శి, చెన్నారావుపేట మండల ఇంచార్జ్ చెన్నూరి రవి, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షులు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట మండల నాయకులు మారపాక రమేష్ ముదిరాజ్, పట్టణ కార్యదర్శి గాండ్ల శ్రీనివాస్, నర్సంపేట పట్టణ యూత్ కార్యదర్శి గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల నాయకులు సంకటి శ్రీనివాస్ గౌడ్, కడారి సురేష్ యాదవ్, కొలిపాక సుధాకర్, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షులు బండి విజయ, చెన్నారావుపేట గ్రామ మహిళా అధ్యక్షురాలు ముంజ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యార్థులు వచ్చిన అవకాశం ఉపయోగించుకోవాలి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



ప్రతి విద్యార్థి తనకు వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల స్పెషల్ ఆఫీసర్ భాగ్యలక్ష్మి అన్నారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్పెషల్ ఆఫీసర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకొని ఉన్నతులుగా ఎదుగాలని, క్రమశిక్షణతో చదివి తల్లిదండ్రుల కోరికను తీర్చాలని అన్నారు. పదో తరగతి ఫెయిల్ అయిన విద్యార్థులకు ప్రభుత్వం స్ఫూర్తి కార్యక్రమాన్ని నిర్వహించిందని ఉపాధ్యాయులు విద్యార్థులను చక్కగా చదివించి ఉత్తీర్ణులు అయ్యే విధంగా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిడివో శ్రీనివాసరావు, ఎంఇవో సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలి

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



గుడిసె వాసులపై అర్ధరాత్రి భయభ్రాంతులకు గురిచేసిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సీపీఎం నర్సంపేట పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు ఈసంపెల్లి బాబు, కొరబోయిన కుమారస్వామి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా నర్సంపేట పట్టణంలోని నెక్కొండ రోడ్డులో గల ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ 601/1/1 గుడిసెలు వేసుకొని నివసిస్తున్న గుడిసె వాసులను శనివారం తెల్లవారు జామున సుమారు 3.35నిమిషాలకు కాకతీయ నగర్ గ్రామానికి చెందిన భూస్వామి బైరబోయిన వెంకటయ్య, తండ్రి బాలయ్య మరియు తన కుమారులు విజయ్, రాంప్రసాద్, బాలకిషన్ మరియు గుర్తు తెలియని వ్యక్తులు నలుగురు వ్యక్తులు మహేంద్ర టియు 300 కారులో గుడిసె వాసుల మీద దాడి చేయడానికి మరణాయుధాలతో వచ్చారన్నారు. వారిని గుడిసెలో నివాసం ఉంటున్న ఒక మహిళా చూసి గట్టిగా అరవగా గుడిసెలో నివాసం ఉంటున్న వారు అందరూ లేసేసరికి అక్కడినుండి కారులో పారిపోవడం జరిగిందన్నారు. గతంలో కూడా ఒకసారి మరణ ఆయుధాలతో దాడి చేసి గుడిసెలను కాలబెట్టిన ఘటనలో వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు, అత్యాయత్నం కేసు ఉన్న వారిలో మార్పు రావడం లేదన్నారు. ఇప్పటికైనా మాకు రక్షణ కల్పించి అర్ధరాత్రి మాపై దాడికి ప్రయత్నం చేసిన వారిపై విచారణ చేసి కఠిన చర్యలు తీసుకోవాలని సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నర్సంపేట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో ఎండీ ఫరిదా, వజ్జంతి విజయ, బి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## పొదుపు చేయడం అలవర్చుకోవాలి

దుగ్గొండి, మే 24, ప్రభాతవార్త



ఒక నెలలో సంపాదించి చిన సంపాదనను ఒకరోజు పొదుపు చేసుకుంటే వృద్ధాప్యంలో ఆనందంగా జీవించ వచ్చునని సమితి అధ్యక్షుడు మహ్మద్ ఉస్మాన్ అన్నారు. మండల కేంద్రం పరమేశ్వర పురుషుల పొదుపు సంఘం 14వ వార్షిక సమావేశం శుక్రవారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తులకు వెళ్లి డబ్బులు తీసుకోకుండా పొదుపు సంఘంలో సభ్యత్వం పొంది తక్కువ వడ్డీతో రుణాలు పొందాలన్నారు. పురుషుల సంఘాన్ని బలోపేతం చేసే విధంగా ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు బట్టు బక్కయ్య, ఉపాధ్యక్షులు పులి బిక్షపతి, పాలకవర్గం గ్రై.మోహన్, బూరుగు అశోక్, జక్కుల రాజమౌళి, పాత రాజేందర్, యాదగిరి కర్ణాకర్, మోటం సురేష్, కూన రమేష్, జక్కుల శ్యామ్, సహకార సంఘం డీఈవో నవీన్, దుగ్గొండి పరమేశ్వరపురుషుల పొదుపు సంఘం అధ్యక్షుడిగ జక్కుల రాజమౌళి, కమిటి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పులి బిక్షపతిని ఎన్నుకున్నారు. ఈ ఎన్నిక సమితి అధ్యక్షులు మహ్మద్ ఉస్మాన్, నవీన్ ఆధ్వర్యంలో కమిటిని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సంఘం అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతున్నారు. పురుషుల సంఘాన్ని బలోపేతం చేసే విధంగా కృషి చేస్తామన్నారు.

## బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్‌లో ముగిసిన వేసవి శిక్షణ శిబిరం

నర్సంపేట, మే 24, ప్రభాతవార్త



బాలాజీ ఇంటిగ్రేటెడ్ టీచింగ్ స్కూల్లో శనివారంతో వేసవి శిక్షణ శిబిరం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో బాలాజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ హాజరయ్యారు. అనంతరం చైర్మన్ మాట్లాడుతూ వేసవి సెలవుల్లో పిల్లలు వివిధ రంగాలలో శిక్షణ పొందడానికి ఇంకా పిల్లలు మొబైల్ ఫోన్స్ తదితర వాటికి దూరంగా ఉండడానికి వేసవి శిక్షణ శిబిరం కార్యక్రమం ఏప్రిల్ 29 నుండి మే 25 వరకు విజయవంతంగా నిర్వహించడం జరిగిందన్నారు. అనంతరం ట్రెజరర్ మాట్లాడుతూ భగవద్గీత నేర్చుకోవడం వలన విద్యార్థులు విలువలతో కూడిన వ్యక్తిత్వమును పెంపొందించుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా వివిధ విభాగాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ డాక్టర్ వనజ చేతుల మీదుగా బహుమతులు మరియు సర్టిఫికెట్స్ అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ డాక్టర్ రాజేశ్వర్ రెడ్డి, బాలాజీ టెక్నో స్కూల్ ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ రెడ్డి, ప్రిన్సిపాల్ జ్యోతి, అక్షర ద స్కూల్ ప్రిన్సిపాల్ భవాని, ఏవో సురేష్, ఉపాధ్యాయ బృందము, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# యువ వికాసం పథకాన్ని అమలు చేయాలి

నల్లబెల్లి, మే 24, ప్రభాతవార్త


రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు నిరుద్యోగులకు ఆర్థిక అభివృద్ధి కోసం ప్రకటించిన రాజీవ్‌యువ వికాసం పథకాన్ని ఎలాంటి ఆంక్షలు లేకుండా అర్హులైన యువతీ యువకులు అమలు చేయాలని బిఆర్ఎస్ మండల నాయకులు, మాజీ సర్పంచ్ నానబోయిన రాజారామ్ అన్నారు. మండల కేంద్రమైన నల్లబెల్లిలోని సుమంగళి ఫంక్షన్‌హాల్‌లో జరిగిన సమావేశంలో బీసీ హక్కుల సాధన సమితి నాయకులు చింతకింది కుమారస్వామి, చీకటి ప్రకాష్ పాండవుల రాంబాబు, నాగెల్లి శ్రీనివాస్, వైనాల వీరస్వామి, మాటూరి హరీష్, బూస



కుమారస్వామి, తదితరులతో కలిసి రాజారావు మాట్లాడారు. రాష్ట్రంలోని ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీలు పేద, మధ్యతరగతి యువతి యువకులంతా బ్యాంకులు బ్యాంకులలో అకౌంట్లు ఓపెన్ చేసి మనీ ట్రాన్సాక్షన్ చేయడం అందరికీ సాధ్యం కాని పని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చెప్పే దానికి బ్యాంకు మేనేజర్లు చేసే దానికి పొంతన లేదన్నారు. ఎలాంటి సిబిల్ స్కోరు లేకుండానే ఎంపికైన యువతీ యువకులకు రాజీవ్ యువ వికాసం పథకం వర్తింప చేస్తామని డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క, అంటున్నప్పటికి బ్యాంకు మేనేజర్లు ఇది విరుద్ధంగా చెప్పటం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వమే ఈ అంశానికి సంబంధించి ఒక జీవోను విడుదల చేయాలని బ్యాంకు అధికారులతో చర్చించాలని ప్రభుత్వానికి రాజారాం విజ్ఞప్తి చేశారు. లేనియెడ బ్యాంకులో అకౌంట్ల ద్వారా మనీ ట్రాంజెక్షన్ చేసుకుంటూ సిబిల్ స్కోరు పరిధిలో ఉన్న వాళ్లు మాత్రమే ఈ పథకం ద్వారా లబ్ధిపొందే అవకాశాలు ఉన్నాయని ఎలాంటి సిబిల్ స్కోరు లేని పేద మధ్యతరగతి యువతీ యువకులు ఈ పథకం ద్వారా లబ్ధి పొందకుండా పోయే అవకాశం ఉందని అన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ఈ అంశంపైన స్పష్టమైన హామీ ఇస్తూ జీవో విడుదల చేయాలని అన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

దుగ్గొండి, మే 24, ప్రభాతవార్త



మండలంలోని రేకంపల్లి గ్రామానికి చెందిన యాట రవి అనారోగ్యంతో మృతిచెందారు. శనివారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో పదివేల ఆర్థిక సహాయం అందజేశారు. ఈ పరామర్శలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఒలిగె నర్సింగరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు మాదారపు కన్నయ్య, గొట్టికొప్పుల నర్సింహస్వామి, ఆశాల ఐలయ్య, ఆశాల అశోక్, కోటి, హింగ్లె రవీందర్, రంపిస చిరంజీవిరావు, సోమిడి బిక్షపతి, సత్యం, పొన్నం శివ, పొన్నం వేణు, పొన్నం శ్రావణ్, తిరుపతి, ఒలిగె సురేష్, మాదారపు రాజేష్, మంద కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీధర్ బాబు మెప్పుల కోసం తిప్పలు పడుతున్న కాంగ్రెస్ నాయకులు

**దళిత ఎంపీ కి జరిగిన ప్రోటోకాల్ అవమానం వెనకాల ఎవరి హస్తం ఉందో...!?**

**బిఆర్ఎస్ కాటారం మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్**



*కాటారం, మే 24, ప్రభాతవార్త*

కాటారం మండలకేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈసమావేశంలో మండల ఇంచార్జ్ జోడు శ్రీనివాస్ మాట్లాడుతూ.. నియోజకవర్గ ఇన్చార్జి పుట్ట మధు కాళేశ్వరం వచ్చి శ్రీపాద ట్రస్ట్ ద్వారా ఏం సేవ చేస్తున్నాడని, ఇక్కడ మంత్రి అని ఎద్దేవా చేయడంతో ఆలోచనలో పడ్డ మంత్రి శుక్రవారం నుండే అన్నదాన కార్యక్రమం ప్రారంభించాడని అన్నారు. సరస్వతీ పుష్కరాలు ప్రారంభమై ఎనిమిది రోజులు అవుతున్న చివరి మూడు రోజులకే మాత్రమే భక్తులకు అన్నదానం పెట్టాలని ఎందుకు అనిపించిందన్నారు. ప్రజలలో నుండి వస్తున్న వ్యతిరేకతను కప్పిపుచ్చుకోవడానికేనా, పవిత్రమైన పుష్కరాలను కాంట్రాక్టుల పేరుతో కార్యకర్తలకు దోచిపెట్టడానికే ఏర్పాటు చేసినట్లుగా ఉందని ఎద్దేవా చేశారు. యూత్ అధ్యక్షులు రామిళ్ళ కిరణ్ మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ప్రజలకు వేరే ఏ సమస్యలు లేనట్టు ప్రభుత్వం దృష్టికి నాయకుల దృష్టికి పుట్టమదన్న ఏ సమస్య అయితే తీసుకువెళ్తారో దాన్ని, నిత్యం పట్టుకుని వాళ్ళ నాయకుని మెప్పు పొందడానికి కాంగ్రెస్ కార్యకర్తలు పాటుపడుతున్నారని, ఈ విధంగా కార్యకర్తలు వాళ్ల సార్ మెప్పు పొందడానికి తోటి దళితుడిని కూడా అవమానపరిస్తే స్పందించడం లేదని అన్నారు. మీలాంటి వాళ్లు బానిసత్వంలో మగ్గుతూ తోటి దళితులకు బాసటగా నిలవడం లేదని బహుజన నాయకుడైన పుట్ట మధు ఎంపీ వంశీకృష్ణ కోసం పార్టీలను చూడకుండా నేరుగా ప్రభుత్వ అధికారులను పాలకవర్గ మంత్రిని, ఎంపీ ప్రోటోకాల్లో మర్చిపోవడంపై హెచ్చరించాడు అని పేర్కొన్నారు. తొలిసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ముఖ్యమంత్రి హోదాలో మంథని నియోజకవర్గానికి వచ్చి 500 కోట్లు 1000 కోట్లు నియోజకవర్గ అభివృద్ధికి ప్రకటిస్తాడని ఆశపడితే ఉట్టి చేతులతోటి వచ్చి చేతిలో కాళేశ్వరం ప్రసాదం పట్టుకొని వెళ్ళాడని ఎద్దేవా చేశాడు. ముఖ్యమంత్రి తర్వాత ముఖ్యమంత్రి మా సార్ అని స్థానిక కాంగ్రెస్ నాయకులు జబ్బలు చర్చుకుంటారు కానీ ముఖ్యమంత్రిని తీసుకువచ్చి ఒక్క రూపాయి కూడా నియోజకవర్గ అభివృద్ధి కోసం తీసుకురాలేకపోయిన మంత్రిగా శ్రీధర్ బాబు నిలిచిపోయారని దుయ్యబట్టారు. ఇకనుండి అయినా పుట్ట మదన్న మీద అనుచిత వ్యాఖ్యలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. మండల నాయకులు జక్కు శ్రావణ్ మాట్లాడుతూ.. పుష్కరాలకు ఆదరణ కరవై నియోజకవర్గంలోని గ్రామ గ్రామాన బస్సులను పంపించి ఫ్రీ బస్సులనీ ప్రచారం చేసి మధ్యాహ్నం లంచ్ అని చెప్పి తిరుగు ప్రయాణంలో కూలీ డబ్బులు ఇస్తారని చెప్పి పుష్కరాలను విజయవంతం చేయడానికి ఆపసోపాలు పడుతున్నడు శ్రీధర్ బాబు అంటూ ఆరోపణ చేశారు. కాళేశ్వరం పుష్కరాలలో వడదెబ్బతో మృతి చెందిన మంతెన శ్రీనివాస్ మరణాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకులు అనారోగ్యం బాగా లేక చనిపోయాడు తప్ప విధులలో చనిపోలేదన్నట్లు మీడియా సమావేశంలో తెలపడాన్ని తీవ్రంగా ఖండిస్తూ, శవాల మీద పేలాలు ఏరుకునే మీరే ఈ విధంగా మాట్లాడితే ఎలా? తక్షణం ఆకుటుంబానికి ఎక్స్ గ్రేషియా మరియు ఉద్యోగం రాష్ట్రమంత్రి ముందుండి ఇప్పించాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం దేవస్థానం చుట్టూ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా తన ప్రైవేటు కాంగ్రెస్ సైన్యాన్ని పెట్టుకొని ఎండోమెంట్ వారికి వచ్చే ఆదాయానికి గండి కొడుతూ ప్రజలు క్యూ లైన్ ల ద్వారా ఎలా అయితే వెళ్తారో అలా కాంగ్రెస్ కార్యకర్తలను దర్శనానికి వెళ్ళనీయకుండా నేరుగా గర్భగుడిలోకి తీసుకెళ్లి మళ్ళీ బయటికి పడగొట్టేంతవరకు కాంగ్రెస్ కార్యకర్తలు వాకీటాకీలతో పనిచేస్తున్నారని అన్నారు. దీనివల్ల ఎండోమెంట్ ఆదాయం దెబ్బతింటుందని ప్రభుత్వ అధికారులకు గుర్తు చేశారు. దేశంలో ఏ ప్రాంతంలో లేని విధంగా దైవ దర్శనానికి వచ్చే భక్తుల వద్ద నుండి విలేజ్ ఎంట్రన్స్ టోల్ అని చెప్పి, మంత్రి మరియు ఆయన తమ్ముడు ఇద్దరూ కలిసి వాటాల కోసం మరియు కాంగ్రెస్ నాయకుల జేబులు నింపడానికి ఆ టోల్ వసూలు చేపిస్తున్నారని ఆరోపించారు. గతంలో జిల్లా కలెక్టర్ టోల్ వసూలు చేయొద్దని పత్రికాముఖంగా చెప్పినప్పటికీ మళ్లీ మూడు రోజుల నుంచి వసూలు చేస్తున్నారని, దీనిలో భారీగా మంత్రి తమ్మునికి ముడుపులు ముట్టాయని తక్షణం దీనిపై కలెక్టర్ స్పందించాలని డిమాండ్ చేశారు. మిగతా రెండు రోజులైనా కాళేశ్వరం గ్రామంలోకి ఎంట్రీ టోల్ లేకుండా వెంటనే వారిని టోల్ వసూలను నిలుపుదల చేయాలని ప్రభుత్వ అధికారులను వేడుకోవడం జరిగింది. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ కాటారం ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు కొండ గొర్ల వెంకటస్వామి, పార్టీ సీనియర్ నాయకులు నరివెద్ది శ్రీనివాస్, కొండపర్తి రమేష్ మరియు టిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఈనెల 26న జిల్లా స్థాయి ఎంపిక పోటీలు

*భూపాలపల్లి, మే 24, ప్రభాతవార్త*

జిల్లాస్థాయి సబ్ జూనియర్ అథ్లెటిక్స్ పోటీలు ఈనెల 26న జిల్లా కేంద్రంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి పూతల సమ్మయ్య శనివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. భూపాలపల్లి పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ స్టేడియంలో 8,10,12 సంవత్సరాలు చెందిన క్రీడాకారులకు పలు విభాగాలలో పోటీలు నిర్వహించడం జరుగుతుందని వెల్లడించారు. జిల్లాలోని క్రీడాకారులు అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.

## కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మొట్ట కిరణ్

*రేగొండ మే 24 ప్రభాతవార్త :*



గోరి కొత్తపల్లి మండలం దామరంచపల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులుగా మొట్ట కిరణ్ ఏక గ్రీవంగా ఎన్నికయ్యారు. ఎంపిటిసి పరిధి ఇన్చార్జీలు మాజీ జడ్పిటిసి పత్తి ప్రభాకర్, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జోరు సుదర్శన్ ఆధ్వర్యంలో శనివారం గ్రామ కమిటీలను నియమించారు. అధ్యక్షులుగా మొట్ట కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ కడపక తిరుపతి, ఉపాధ్యక్షులుగా బొట్ల ప్రతాప్, కడపక రవి, ప్రధాన కార్యదర్శిగా ఏలేటి జనార్ధన్, కార్యదర్శిగా అమరేందర్ రెడ్డి, యూత్ అధ్యక్షులుగా బొట్ల సురేష్, ఎస్సీ సెల్ అధ్యక్షులుగా దుప్పటి సురేష్, బీసీ సెల్ అధ్యక్షులుగా గంగారబోయిన కుమార్, ఎస్సీ సెల్ అధ్యక్షురాలుగా కోళ్లపాక సుజాత, మైనార్టీ సెల్ అధ్యక్షులుగా ఎండి నాజర్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తమ ఎన్నికకు సహకరించిన భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా, మండల నాయకులకు మొట్ట కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

*భూపాలపల్లి, మే 24, ప్రభాతవార్త*



త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలని, ప్రజల్లో మంచితనం ఉన్నవారికే అవకాశాలు ఉంటాయని, 30 వార్డుల్లో కాంగ్రెస్ నేతలు గెలుపొందాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మొత్తం 30 వార్డుల ముఖ్య నేతలతో ఎన్నికల నిర్మాణ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజి తో కలిసి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షేత్ర స్థాయి నుండి పార్టీ నిర్మాణంలో సామాజిక న్యాయం పాటించడం ద్వారా ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుద్దామని కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షీ నటరాజన్ అన్నారని గుర్తుచేశారు. గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు పార్టీ ప్రక్షాళనలో పీసీసీ పరిశీలకుల బాధ్యత అత్యంత కీలకమైందన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని ఎమ్మెల్యే సూచించారు. త్వరలో జరగనున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించుకోవాలన్నారు. ఘనంగా టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదిన వేడుకలు..ఈరోజు టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ కుమార్ గౌడ్ జన్మదినం సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో భూపాలపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన జన్మదిన వేడుకల్లో ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు డీసీసీ అధ్యక్షుడు, ట్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్ చైర్మన్ అయిత ప్రకాష్ రెడ్డి, జిల్లా పరిశీలకులు మాసంపెల్లి లింగాజితో కలిసి కేకు కట్ చేసి వేడుకలు జరిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం అహర్నిశలు కృషి చేస్తూ వారి అభ్యున్నతి కోసం పాటు పడుతున్న గొప్ప నాయకుడు మహేష్ కుమార్ గౌడ్ అని అన్నారు. పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఉచిత బస్సు సేవలు అభినందనీయం

**భక్తురాళ్లు రజిత, మల్లీశ్వరి**

*కాళేశ్వరం, మే 24, ప్రభాతవార్త*



సరస్వతి పుష్కరాలకు కాళేశ్వరం వచ్చే భక్తుల రాకపోకలకు మహాలక్ష్మి ఉచిత బస్సు సౌకర్యం, కాళేశ్వరం బస్ స్టాండ్ నుండి సరస్వతి ఘాట్ వరకు, దేవాలయం పరిసరాల వరకు ఆర్టీసీ, సింగరేణి తదితర సంస్థలు ఏర్పాటు చేసిన ఉచిత షటిల్ బస్ సర్వీస్ సేవలు ఎంతో అభినందనీయం అని భక్తులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా కరీంనగర్ నుండి వచ్చిన రజిత అనే భక్తురాలు మాట్లాడుతూ..ఇలాంటి సేవలు ఏర్పాటు చేయడం వల్ల మేము సులభంగా సరస్వతి పుష్కర స్నానం ఆచరించి, కాళేశ్వర ముక్తీశ్వర స్వామిని దర్శించుకునే అవకాశం పొందామని తెలిపారు. వయోజనులు, పిల్లలు, వృద్ధులు ఇలా అందరికీ ప్రయాణం సౌకర్యం కల్పించారని, బస్ స్టాండ్ నుండి పుష్కర ఘాట్ వరకు, అక్కడి నుండి దేవాలయం సమీపం వరకు ఉచిత బస్ సేవలు ఏర్పాటు చేసారని, ఎలాంటి ఇబ్బంది లేకుండా సక్రమంగా పుష్కర స్నానం, స్వామి దర్శనం జరిగిందని సంతోషం వ్యక్తం చేశారు. సిద్దిపేట మండలం కుకునూరుపల్లి మండలం గ్రామం నుండి వచ్చిన మల్లిశ్వరి మాట్లాడుతూ... తాను, తన కూతురు ఇద్దరం ఆర్టీసీ బస్ లో మహాలక్ష్మి ఉచిత బస్సు పథకం ద్వారా జీరో టికెట్ తో బస్ స్టాండ్ కు చేరుకున్నామని బస్ స్టాండ్ లో ఉచిత బస్ షటిల్ సర్వీస్ ద్వారా పుష్కర ఘాట్ , దేవాలయం వరకు ఏర్పాటు చేసిన ఉచిత బస్ సౌకర్యం వల్ల ట్రాఫిక్ సమస్య రాకుండా త్వరగా పుష్కర స్నానం, స్వామి దర్శనం చేసుకున్నామని తెలిపారు. అలాగే పెద్దపల్లి నుండి వచ్చిన కాంతమ్మ అనే భక్తురాలు మాట్లాడుతూ..ఉచిత బస్సు సౌకర్యం వల్ల సుదూర ప్రాంతం నుండి కాళేశ్వరం వచ్చామని, ఆర్థికంగా ఎలాంటి నగదు చెల్లించాల్సిన అవసరం లేకుండా పుష్కర స్నానం, స్వామి దర్శనం కలిగిందని సంతోషం వ్యక్తం చేశారు. భక్తుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం మహాలక్ష్మి ద్వారా ఉచిత ప్రయాణం అందించడంతో పాటు కాళేశ్వరం నుండి ఆర్టీసీ, సింగరేణి సంస్థ ఉచిత బస్సు సేవలు అందిచడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.

# కొనసాగుతున్న పారిశుద్ధ్య కార్యక్రమాలు

*కాటారం, మే 24, ప్రభాతవార్త*



సరస్వతి పుష్కరాల నేపథ్యంలో కాటారం మండలకేంద్రంలో ప్రధాన రహదారిలకు ఇరువైపులా కాటారం గ్రామ పంచాయతీ కార్యదర్శి మహమ్మద్ షగీర్ ఖాన్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టారు. ఈసందర్భంగా మండలకేంద్రంలో ఎలాంటి చెత్త చెదారం లేకుండా ఎప్పటికప్పుడు పారిశుద్ధ్య కార్మికులచే తొలగింపజేస్తున్నారు. అదేవిదంగా రోడ్ల వెంట ఎక్కడ కూడా దుర్గంధం రాకుండా విస్తృత ఏర్పాట్లు చేస్తూ పుష్కర భక్తులకు సహకరిస్తున్నారు. పారిశుద్ధ్య చర్యలు చేపట్టేందుకు ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షణ చేపడుతూ పలు సూచనలు చేస్తున్నారు ఎం కార్యక్రమంలో కాటారం గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# అడవి,ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరుగకపోతే అంతరాలు పెరుగుతాయి

**-వీడియో కాన్ఫరెన్స్‌లో**

**రాష్ట్ర మహిళా మంత్రులు**



*మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:* అడవి, ఆదివాసి ప్రాంతాల్లో అభివృద్ధి జరుగకపోతే అంతరాలు పెరిగిపోతాయని రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ, మహిళా,శిశుసంక్షేమశాఖ మంత్రి ధనసరి అనసూయ(సీతక్క)లు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి పూర్వ వరంగల్, ఆదిలాబాద్ జిల్లాల ఎమ్మెల్యే, కలెక్టర్‌లు, ఫారెస్ట్ అధికారులు, ఆర్అండ్‌బి అధికారులతో వీడియోకాన్ఫరెన్స్ నిర్వహించగా మహబూబాబాద్ నుండి జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్, అధనపు కలెక్టర్ కె.వీరబ్రహ్మాచారిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ అటవీ, అభయారణ్య చట్టాల కారణంగా కొన్ని జిల్లాల్లోని ప్రాంతాల్లో సింగల్ రోడ్లు కూడా రావడం లేదని, రహదారి సదుపాయం లేకపోతే ఆ ప్రాంతాలు ఎలా అభివృద్ధి సాధిస్తాయన్నారు. వర్షాకాలంలో రోడ్లు లేకపోవడంతో బురదలో కూరుకపోతున్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టేందుకు అటవీశాఖ సహకరించాలన్నారు. ఇతర రాష్ట్రాల్లో ఏ రకంగా అయితే అటవీ ప్రాంతాల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నారో ఇక్కడ కూడా అవే నిబంధనలు అమలు చేయాలన్నారు. ప్రజల సౌకర్యార్థం అటవీఅభయారణ్య చట్టాల్లో కొన్ని సడలింపులు ఉన్నాయని వాటిని వర్తింపజేసి ములుగు, ఆదిలాబాద్,భద్రాద్రి కొత్తగూడెం వంటి ప్రాంతాల్లో రోడ్ల సదుపాయం కల్పించాలన్నారు. రాష్ట్ర అటవీ,దేవాదాయశాఖ మంత్రి కొండ సురేఖ మాట్లాడుతూ అధికారులకు పనులకు సంబందించి ప్రపోజల్స్‌తో మూడు రోజుల్లోగా నివేదికలు తయారుచేసి ఇవ్వాలని, అదేవిధంగా పనులకు సంబందించి టెండర్లు ఇవ్వాలని, ఇచ్చిన టెండర్ల కాలవ్యవది పూర్తి అయితే రీ టెండర్లకు అవకాశం కల్పించాలన్నారు. కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌మోహన్, సంబందిత ఫారెస్ట్ అధికారులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ వార్త



# గిరిజన ఎస్టి న్యాయవాదుల సంఘం నుండి బాలాజినాయక్ తొలగింపు

**-సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్‌నాయక్**

*మహబూబాబాద్ టౌన్,మే24,ప్రభాతవార్త:* మహబూబాబాద్ గిరిజన ఎస్టి న్యాయవాదుల సంఘం నిర్ణయాలకు వ్యతిరేకంగా వ్యవహరిస్తున్న సంఘం ఉపాధ్యక్షులు బానోత్ బాలాజిని సంఘం నుండి తొలగిస్తున్నట్లు సంఘం జిల్లా అధ్యక్షుడు భూక్య మోహన్‌నాయక్ తెలిపారు. శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో మోహన్‌నాయక్ మాట్లాడుతూ ఈ రోజు నుండి గిరిజన ఎస్టి న్యాయవాదుల సంఘానికి అతనికి ఎటువంటి సంబంధం లేదన్నారు. ఈ సమావేశంలో సంఘం ప్రధాన కార్యదర్శి బానోత్ లాలునాయక్, కోశాధికారి కొర్ర మున్ననాయక్, మహిళ కార్యదర్శి గుగులోతు సునిత, బాదావత్ చక్రవర్తి, భాస్కర్, సుమన్, సురేష్, మోహన్‌చంద్, నాగేశ్వరరావు, సతీష్, గుశాల్, సురేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు విత్తనాలు, ఎరువులు అందుబాటులో ఉంచాలి

**-ఎమ్మెల్యే భూక్య మురళినాయక్**

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే24,ప్రభాతవార్త:*



వర్షాకాలం సమీపిస్తున్నందున వివ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందుబాటులో ఉండేలా చూడాలని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. శనివారం స్థానిక రైతువేధికలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ నకిలీ విత్తనాలు అరికట్టాలని, నకిలీ విత్తనాలు విక్రయిస్తే పిడియాక్టు నమోదు చేయాలన్నారు. రైతులు అధికృత డీలర్ వద్ద మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలని, కొనుగోలు చేసిన వెంటనే రషీదులు తీసుకోవాలన్నారు. అలాగే వరికొయ్యలను తగులబెట్టవద్దని తద్వారా భూసారం క్షీణిస్తుందన్నారు. అనంతరం రైతులకు సబ్సిడిపై పచ్చిరొట్ట విత్తనాలను అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి విజయనిర్మల, ఉద్యానవన అధికారి మరియన్న, ఎడిఏ అజ్మీర శ్రీనివాసరావు, ఏవో టెక్నికల్ రాజు, మహబూబాబాద్ మండల వ్యవసాయ అధికారి తిరుపతిరెడ్డి, కేసముద్రం ఏవో వెంకన్న, గూడూరు ఏవో అబ్దుల్ మాలిక్, నెల్లికుదురు ఏవో యాస్మిన్, ఇనుగుర్తి ఏవో రాంబాబు, మహబూబాబాద్ డివిజన్ ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# సైబర్ నేరస్థుల ఉచ్చులో పడొద్దు

**-మరిపెడ సిఐ రాజ్‌కుమార్‌గౌడ్**

*మరిపెడ,మే24,ప్రభాతవార్త:*



ప్రభుత్వ ఉపాధ్యాయులతో పాటు ప్రజలు సైబర్ నేరగాళ్ల ఉచ్చులో పడకుండా అప్రమత్తంగా ఉండాలని మరిపెడ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రాజ్‌కుమార్‌గౌడ్ అన్నారు. శనివారం మరిపెడ మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉపాధ్యాయులకు జరుగుతున్న శిక్షణ కార్యక్రమంలో వారు పాల్గొని అవగాహన కల్పించారు. ఎంఈవో అనితాదేవి అధ్యక్షతన జరిగిన సదస్సులో వారు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని డబ్బులు కోల్పోవద్దని, మార్కెట్‌లో విరివిగా వాడుతున్న సోషల్‌మీడియాపై అవగాహన కల్పించారు. యాప్‌లను అవసరం మేరకే ఉపయోగించాలన్నారు. అనవసరపు యాప్‌లను డౌన్‌లోడ్ చేసుకోవద్దని, వ్యక్తిగత ఫొటోలను సోషల్‌మీడియాలో షేర్ చేయవద్దని, అపరిచిత వ్యక్తులతో మాట్లాడొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు సంతోష్‌కుమార్, అంజమ్మ, రిసోర్స్ పర్సన్స్ లింగాల మహేష్‌గౌడ్, లింగయ్య, యాదగిరి, వెంకన్న, శ్రీను, మంగు, మంగిలాల్, ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మినీ ట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన

**-2.42కోట్ల నిధులతో హాస్టల్ మంజూరు**

**-ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

*బయ్యారం,మే24,ప్రభాతవార్త:*



ఇటీవల బయ్యారం మండలంలో ఇందిరాగాంధీ విగ్రహావిష్కరణకు వచ్చిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్కకు పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్ ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా అభివృద్ధి చేయాలని విన్నవించుకున్నారు. అందులో భాగంగా ఊరకుంట చెరువును మినీ ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దేందుకు ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య నధుల నుండి 10లక్షలు మంజూరు చేసి శనివారం మినీ ట్యాంక్‌బండ్ పనులకు శంకుస్థాపన చేశారు. ఎమ్మెల్యే స్వయంగా జెసిబి ఎక్కి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామానికి 2.42కోట్ల నిధులతో హాస్టల్ మంజూరు చేయడంతో ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో రామాలయం, హనుమాన్ టెంపుల్‌కు నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని గ్రామస్థులు కోరగా సానుకూలంగా స్పందించి అతిత్వరలోనే గ్రామాన్ని పూర్తిస్థాయిలో అభివృద్ధి చేస్తామని హామి ఇచ్చారు. అనంతరం గంధంపల్లి-కొత్తపేట గ్రామానికి చెందిన కాంగ్రెస్ యువ నాయకులు బోడ సాయి వివాహ్ రిసెప్షన్‌కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఎమ్మెల్యే వెంట కాంగ్రెస్‌పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్య ప్రవీణ్‌నాయక్, సింగిల్‌విండో డైరెక్టర్ తిరుమల ప్రభాకర్‌రెడ్డి, సింగిల్‌విండో డైరెక్టర్ జూలకంటి సీతారాంరెడ్డి, కడియాల వెంకటరామయ్య, గోపాల్, కారుబోతుల రాంమూర్తి, అన్నపూర్ణ, సురేష్, శివ, రవి, శ్రీను, రాజు, రామయ్య, దుర్గారావు, పుల్లన్న, బాలకృష్ణ, చారి తదితరులు పాల్గొన్నారు.

# జవాన్ అజహర్‌ను సన్మానించిన రామాలయ కమిటీ

*బయ్యారం,మే24,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రానికి చెందిన షేక్ అజహార్ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని స్వగ్రామానికి వచ్చిన రాగా విషయం తెలుసుకున్న బయ్యారం రామాలయ కమిటీ ఆధ్వర్యంలో ఆర్మీ జవాన్ అజహార్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ డాక్టర్ కృష్ణారెడ్డి, సెక్రటరీ కొల్లా వెంకటేశ్వరరావు, సభ్యులు మధు, వైఎస్, సత్తిబాబు, వెంకటేశ్వరరావు, ఉప్పలయ్య, బాబురావు, వెంకటనారాయణ, తిరుపతిరావు, గోపాల్, మల్లయ్య, నాగు, నర్సయ్య, సుమన్, నరేందర్, లింగయ్య, ముస్లిం పెద్దలు షరీఫ్, బాబా, భాషా మీరా, కమల్, నాగుల్‌మీరా, జిలాని తదితరులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొని వచ్చిన జవాన్‌కు సన్మానం

*బయ్యారం,మే24,ప్రభాతవార్త:*



జిల్లాలోని బయ్యారం మండలకేంద్రానికి చెందిన షేక్ ఖాసీం-యాకుబీల కుమారుడు షేక్ అజహార్ ఆర్మీలో ఉద్యోగం చేస్తూ ఆపరేసన్ సింధూర్‌లో పాల్గొని తన స్వగ్రామానికి చేరుకున్నాడు. విషయం తెలుసుకున్న పిఆర్‌టియు మండల అధ్యక్షుడు మోహన్‌నాయక్, ఎంఈవో దేవేంద్రచారిల ఆధ్వర్యంలో బయ్యారంలోని బాలుర ఉన్నత పాఠశాలలో షేక్ అజహార్‌ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జవాన్ అజహార్ మాట్లాడుతూ ఆపరేషన్ సింధూర్‌లో పాల్గొనడం బయ్యారం బిడ్డగా, మహబూబాబాద్ జిల్లా వాసిగా చాలా గర్వంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రవి, రామారావు, భాస్కర్, రమేష్, కిరణ్‌సింగ్, శ్రీరామ్, భాస్కర్‌చారి, సాదిక్‌పాషా, వసంతకుమారి, తారాబాయి, సరస్వతి, శ్రీలత, అరుణ, సంధ్యారాణి, విజయశాంతి, సంధ్య తధితరులు పాల్గొన్నారు.

# కుక్క కాటుతో బాలికకు తీవ్ర గాయాలు

*మహబూబాబాద్ టౌన్,మే24,ప్రభాతవార్త:* పిచ్చికుక్క కాటుతో బాలికకు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం మున్సిపాలిటి పరిధిలోని పత్తిపాకలో చోటుచేసుకుంది. బాధితుల కథనం ప్రకారం నెహ్రూసెంటర్‌లో పిచ్చికుక్క ఒక వ్యక్తిని కరిచి గాయాలపాలు చేసి పక్కనే ఉన్న పత్తిపాకకు చెందిన మూడు కుక్కలను కరిచింది. అదేక్రమంలో చుక్క శ్రీకాంత్ కుమార్తె చుక్క రియాను కరిచి గాయాలపాలు చేసింది. దీంతో కుటుంబ సభ్యులు బాలికలను స్థానిక ప్రభుత్వ జనరల్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పట్టణంలో రోజురోజుకు కుక్కల బెడద ఎక్కువైందని సంబందిత అధికారులు చోరవ తీసుకొని వీదికుక్కలను అరికట్టాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.



# సిందూర్ విజయం గర్వించదగినది

*తొర్రూర్ మే 24, ప్రభాతవార్త*

ఆపరేషన్ సిందూర్ విజయం గర్వించదగనదని బిజెపి మాజీ ఎమ్మెల్యే మార్తినేని ధర్మారావు అన్నారు సింధూర్ విజయాన్ని పురస్కరించుకొని భారత త్రివిధ దళాల కు వందనం చేస్తూ శనివారం తొర్రూరు పట్టణంలో.స్థానిక రామకృష్ణ థియేటర్ నుండి వెంకటేశ్వర్లు థియేటర్ మీదుగా కూరగాయల మార్కెట్ వరకు జాతీయ జెండాలతో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ధర్మారావు మాట్లాడుతూ పెహల్గాంవ్ వద్ద హిందువులపై ఉగ్రవాదుల దాడుల తర్వాత ప్రధాని నరేంద్ర మోడీ భారత సైన్యానికి పూర్తి స్వేచ్ఛ ఇచ్చి ఒక్క రాత్రి లో పాకిస్థాన్ లో ఉన్న 9ఉగ్రవాద స్థావరాలను పూర్తి స్థాయిలో ద్వంసం చేయడం జరిగింది అని, సుమారు వంద మంది ఉగ్రవాదుల ను అంతమొందించారని,




ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ భారత్ పై దాడికి యత్నిస్తే వెంటనే వారి మిసైళ్లను మన త్రివిధ దళాల డ్రోన్ లు,క్షి పణులతో కూల్చివేశారని , తెలిపారు.ప్రధాని నరేంద్ర మోడీ పాకిస్థాన్ ను అష్ట దిగ్బంధం చేసి భారత్ ముందు మోకరిల్లేలా చేసి , ఉగ్రవాదం,పాక్ ఆక్రమిత కాశ్మీర్ విషయంలో తప్ప మరే విషయం లో చర్చలు లేవంటూ గట్టి హెచ్చరికలు చేశారు అని, పహెల్గాం లో భారత మహిళల సింధూరం చెరిపేసిన ఉగ్రవాదుల ను అంతం చేయడానికి ఆపరేషన్ సిందూర్ పేరుతో పాకిస్తాన్ సైన్యంతో వీరోచిత పోరాటం చేసిన భారత సైన్యానికి సంఘీభావం గాలి నిర్వహించ డం అభినందనీయమని అన్నారు. సౌద రమేష్,లేగా రాం మోహన్ రెడ్డి,పూసాల శ్రీమాన్,గాదె రాంబాబు,కర్ర శ్రీనివాస్ రెడ్డి,కొలుపుల శంకర్, పల్లె కుమార్,పైండ్ల రాజేష్, గట్టు రాంబాబు, సాయిని ఝాన్సీ,అలిసేరి రవిబాబు, భాస్కర్ నాయక్, యాకాంభరం, జంజిరాల నాగరాజు, దొంగరి మహేందర్, సంతోష్, నవీన్, శివ,యాకయ్య,గంధం రాజు ,భరత్,రవి, విష్ణు, తదతరులు పాల్గొన్నారు.

## తొర్రూరు వార్త

## నూతన ఎరువుల షాపు ప్రారంభం

*ప్రభాతవార్త ఇనుగుర్తి మే 23*



మండల కేంద్రంలో చిన్న బస్టాండ్ సెంటర్లో నూతనంగా ఏర్పాటు చేసిన సీడ్స్, పురుగు మందులు ఎరువుల పవనపుత్ర ఆగ్రో ఏజెన్సీస్ షాపును కేసముద్రం ఏఎంసి చైర్మన్ గంట సంజీవరెడ్డి, మండల అగ్రికల్చర్ ఆఫీసర్ భూక్య మహేందర్ తో కలిసి శుక్రవారం ప్రారంభించారు సందర్భంగా వారు మాట్లాడుతూ వివిధ ప్రాంతాలలోనీ రైతులకు అధిక దిగుబడులను ఇచ్చే సలహాలు, సూచనలు ఇస్తూ పంట దిగుబడికి ప్రోత్సహిస్తూ అనేకమంది రైతన్నల సలహాలతో మండలంలోని అన్నదాతలు దూరప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా అన్ని రకాల మల్టీ నేషనల్ కంపనీల సీడ్స్, పురుగుమందులు,ఎరువులతో షాప్ నీ ఏర్పాటు చేయడం జరిగిందని రైతుల వినియోగించుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కురెళ్లి సతీష్ ,గ్రామ పార్టీ అధ్యక్షులుగంజి రాజేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి, చిన్నాల కట్టయ్య, ఏం సి డైరెక్టర్ కొట్టం రాము, షాపు యజమాని వల్లంల మురళి, రైతులు :తోట రవి, జడల సదానందం,.అశోక్ రెడ్డి, నూకల యాకన్న, పెరుమండ్లశంకర్, ఇస్లావాత్ చంద్,మాహంకలి రాము ,సుధీర్, కోలిపాక నారాయణ, పరుపాటి రాములు, యాకన్న ,కొంత ప్రభాకర్, పరుపాటిదేవేందర్, యాకుబ్ రెడ్డి, బేతమల చంద్రయ్య, గాద్దులరాజాలు,రజిని, భూక్య వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మసకబారుతున్న గురుకులాల ప్రతిష్ట కాలేజీలో మూసివేత నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలి

*నర్సింహులపేట,మే 24, ప్రభాతవార్త*



కార్పోరేట్ కళాశాలల వ్యాపారం పెంచడానికే రాష్ట్రంలో ఉన్న 12 గురుకుల జూనియర్ కళాశాలలను మూసివేయాలనే నిర్ణయాన్ని రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని భాజపా రాష్ట్ర నాయకుడు అన్నావజ్జుల సూర్యప్రకాష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ.. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒకటి చొప్పున సమీకృత గురుకులాలను నిర్మిస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించిందని అందులో భాగంగానే 105 సమీకృత గురుకులాలను మంజూరు చేసిందన్నారు.వాటిలో 58 సమీకృత గురుకులాల నిర్మాణం కోసం 662 కోట్లు మంజూరు చేస్తూ రెండేళ్లలో వాటిని పూర్తిచేయాలనే లక్ష్యంగా నిర్దేశించుకుంటూనే ఇంకోవైపు రాష్ట్రంలో గతంలో ఉన్న 12 ఎస్సీ గురుకులాలను మూసివేస్తున్నామని ప్రభుత్వం ప్రకటించిందన్నారు. గత ప్రభుత్వం 293 నుంచి 1023 కు పెంచినా వాటిలో 662 గురుకులాలు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయని,మౌలిక వసతుల సమస్య ఇతర కారణాలతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపడం లేదని..సొంత భవనాలు నిర్మించి వసతులు మెరుగుపరచాల్సిన ప్రస్తుత ప్రభుత్వం ఆ కాలేజీలను మూసివేయాలన్న నిర్ణయం తీసుకోవడం గమనర్హం అన్నారు. పేద విద్యార్థులకు నాణ్యమైన ఉన్నత విద్యను దూరం చేయడమేనని విమర్శించారు. తక్షణమే జూనియర్ కళాశాల మూసివేత నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు.

## రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలి

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే24,ప్రభాతవార్త:*



గిరిజన హక్కుల సాధనకై వచ్చే జూన్ నెల 6వ తేదీన ఖమ్మంలో జరిగే రాష్ట్రస్థాయి ఉద్యమ కార్యాచరణ సభను జయప్రదం చేయాలని ఎల్‌హెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రమేష్‌నాయక్ కోరారు. శనివారం స్థానిక వినాయకతండాలో సంబంధిత గోడపత్రికను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జూన్ 8న ఖమ్మంలోని ఫెవిలియన్ గ్రౌండ్ ఎదురుగా ఐఎంఏ హాలులో ఉదయం 11గంటలకు సభ జరుగుతుందని తెలిపారు. నిరుద్యోగులకు సంబందించిన జాబ్‌క్యాలెండర్ ప్రకారం ఉద్యోగాలు భర్తీచేయాలని, నిరుద్యోగుల సమస్యలు శాశ్వతంగా పరిష్కరించాలని తదితర డిమాండ్‌ల సాధనకై నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి సభకు మేధావులు, విద్యార్థులు, ప్రజలు అధికసంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బాలాజినాయక్, కుశాల్‌నాయక్, భూక్య బాలాజీ, మల్సూర్, హతిరాం, జైల్‌సింగ్‌నాయక్, బాలునాయక్, బుల్లి, లక్కి,పద్మ, సుశీల, అనిత తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి ర్యాంకు సాదించిన జతిన్

*చిన్నగూడూరు,మే24,ప్రభాతవార్త:*



ఇటీవల విడుదలైన టిఎస్‌ఆర్‌జెసి ఫలితాల్లో చిన్నగూడూరు మండలకేంద్రానికి చెందిన పత్తిపాక జతిన్ రాష్ట్రస్థాయిలో 7వ ర్యాంకు సాదించాడు. అదేవిధంగా నేడు విడుదలైన పాలిటెక్నిక్ ఫలితాల్లో అగ్రికల్చర్ విభాగంలో రాష్ట్రంలో 123వ ర్యాంకు సాదించాడు. ఇటీవల విడుదలైన పదొవతరగతి ఫలితాల్లో 577మార్కులు సాదించాడు. చిన్ననాటి నుండి ప్రభుత్వ విద్యాసంస్థల్లో చదివి సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా ఎదిగిన తన తండ్రి పత్తిపాక నరేష్ మార్గదర్శకత్వాన్ని అలవర్చుకొని కష్టపడి ప్రభుత్వ హాస్టల్లో చదువుకుంటూ ప్రతిభావంతునిగా నిలిచాడు. దీంతో మండల ప్రజలు జతిన్‌ను అభినందిస్తున్నారు.

## ప్రత్యామ్నాయ రహదారి ఏర్పాటుకు అఖిలపక్షం కృతజ్ఞతలు

*గార్ల, మే24 ప్రభాతవార్త:*

గతకొన్ని నెలలుగా గార్లమండల ప్రజలు డోర్నకల్ మీదుగా వెళ్ళడానికి సరియైన రహదారి మార్గం లేక అవస్థలు పడుతున్నారని మండల అఖిలపక్షం ఆద్వర్యంలో అనేక ధపాలుగా రైల్వే అధికారులకు వినతుల మేరకు ఎల్‌సి90 గల రైల్వేగేటు ద్వారా ప్రయాణించేందుకు అవకాశం కల్పించిన రైల్వే అధికారులకు మండల అఖిలపక్షం నాయకులు, మండల ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. శనివారం మండల అఖిలపక్షం నాయకులు రైల్వే అధికారలును మర్యాదపూర్వకంగా కలుసుకొని కృతజ్ఞతలు తెలిపారు. ఈసందర్బంగా అఖిలపక్షం నాయకులు మాట్లాడుతు రైల్వే మూడవలైన్ ఏర్పాటు పనుల దృష్ట్య గార్లడోర్నకల్ మద్య ఉన్న రైల్వేగేటు మూసివేయడం, మరోవైపు సీతారామ ప్రాజెక్టు కాలువ నిర్మాణ పనుల దృష్ట్య ప్రత్యామ్నాయ రహదారి మార్గ చూపకుండా రహదారి మూసివేయడంతో గత కొన్ని నెలలుగా గార్లమండల ప్రజలు రవాణ రాకపోకలు, వాహనదారులు అనేక అవస్థలు పడుతున్నారన్నారు. వాహనదారులు, రవాణా సౌకర్యం సరిగా లేకపోవడంతో మండల ప్రజలు పడుతున్న ఇబ్బందులను రైల్వే అధికారుల దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళడం జరిగిందని, విజ్ఞప్తులను నిర్లక్ష్యం చేయడంతో మండల అఖిలపక్షం, సామాజిక సంఘాల ఆద్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపట్టనున్నట్లు హెచ్చరించడంతో సానుకూలంగా స్పందించారని తెలిపారు. రైల్వే మూడవలైను ఏర్పాటు పనులు జరుగుతున్నందున వాహనదారులు జాగ్రత్తలు వహిస్తు వెళ్ళాలని గేటుద్వారా అవకాశం కల్పిస్తున్నట్లు రైల్వే అధికారులు సూచించినట్లు వారు పెర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైల్వే అధికారులు డిఎన్ దినకరన్, ఏఎన్ రమేష్‌బాబు, ఐఓడబ్ల్యూ అఖిల్, ఏపిడబ్ల్యూఐ కృష్ణకుమార్, డిఆర్‌యు సిసి మెంబర్లు ఖాదర్బఆబ, లచ్చిరాం నాయక్, లకు అభినందనలు తెలిపిన వారిలో మండల అఖిలపక్షం నాయకులు ఉన్నారు.



## మహిళలకు సముచిత స్థానం

*నర్సింహులపేట,మే 24, ప్రభాత వార్త*

భారతీయ జనతా పార్టీ మహిళలకు పెద్దపీట వేస్తుందని డోర్నకల్ నియోజకవర్గ భాజాపా ఇన్చార్జి భూక్యా సంగీత నాయక్ అన్నారు.శనివారం ఆమె ఒక ప్రకటన ద్వారా మాట్లాడుతూ .. తెలంగాణ ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కన్సల్టివ్ చైర్ పర్సన్ గా భాజాపా జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే అరుణకు కేటాయించడం పట్ల తెలంగాణ మహిళలు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.కష్టపడి పనిచేస్తే పార్టీలో ప్రతి మహిళకు సమచిత స్థానం లభిస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తీసుకువెళ్లాలని కోరారు.

## తడిసిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

*నర్సింహులపేట,మే 24, ప్రభాతవార్త*

తడిసిన,మొలకెత్తిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని,కొనుగోలు కేంద్రాల నిర్వాహకుల జాప్యంతోనే ధాన్యం తడిసిపోయిందని చర్యలు తీసుకోవాలని పీఏసీఎస్ ముంగిమడుగు డైరెక్టర్ రావణబోయిన సైదులు డిమాండ్ చేశారు.శనివారం మండలంలోని ముంగిమడుగు ఐకెపి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొనుగోలు కేంద్రంలో తడిసిన మొలకెత్తిన ధాన్యాన్ని చూపుతూ పలువురు రైతులు విలేకరులతో మాట్లాడారు.. గత నెల రోజులుగా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రంలో పోసిన కూడా కాంటాలు చేయలేదని వాతావరణ పరిస్థితులతో రైతులు అయోమయానికి గురవుతున్నారని ఉన్నతాధికారులు స్పందించి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. రైతులు మంద నరేందర్ రెడ్డి,గులోత్ నరేష్,రావణబోయిన సైదులు, నిమ్మరబోయిన కరుణాకర్,కట్ల వెంకన్న,గూగులోత్ లచ్చు పలువురు రైతులు డిమాండ్ చేశారు.



## బిసిల హక్కుల కోసం కృషి

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*

టిపిసిసి అధ్యక్షుడు బొమ్మగాని మహేష్‌కుమార్‌గౌడ్ బిసిల హక్కుల



కోసం వారి సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తున్నారని కాంగ్రెస్‌పార్టీ రాష్ట్ర నాయకుడు బుడిగె సతీష్‌గౌడ్ అన్నారు. ఆయన సారథ్యంలో రాష్ట్రంలో కాంగ్రెస్‌పార్టీ మరింత బలోపేతం కానుందన్నారు. ఆయన జన్మదినం సందర్భంగా శనివారం ఆసుపత్రుల్లో రోగులకు పండ్లు, బ్రెడ్ పంపిణి చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు సతీష్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

## వృత్యంతర శిక్షణను వినియోగించుకోవాలి

*గూడూరు, మే 24, ప్రభాతవార్త*

వృత్యంతర శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను తమ పాఠశాలల్లో అమలు చేయాలని ఎమ్మీఓ రవికుమార్ కోరారు. స్థానిక బాలుర



హైస్కూల్‌లో వృత్యంతర శిక్షణా శిబిరం ముగింపు సందర్భంగా ఉపాధ్యాయులతో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. శిక్షణా శిబిరంలో ఉత్తమ భాగస్వాములుగా గుర్తించిన ఉపాధ్యాయులకు బహుమతులు అందజేసారు. అదేవిధంగా శిక్షణ అందించిన రిసోర్స్ పర్సన్లను, ఈ నెలలో పదవీ విరమణ పొందనున్న ఉపాధ్యాయులను శాలువాలతో సన్మానించి వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో మండల సిఆర్‌పిలు, ఎమ్మార్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## ముగిసిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ

*కేసముద్రం, మే 24, ప్రభాతవార్త*

కేసముద్రం ఉన్నత పాఠశాలలో కేసముద్రం, ఇనుగుర్తి మండలాల ఉపాధ్యాయులకు ఐదు రోజుల పాటు నిర్వహించిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ శిబిరం శనివారం ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో ఈ రెండు మండలాల ఎమ్మీఓలు కాలేరు యాదగిరి, జంగా రూపారాణిలు మాట్లాడుతూ శిక్షణశిబిరంలో నేర్చుకున్న అంశాల ఆధారంగా ప్రతి ఉపాధ్యాయుడు విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధనను అందించాలని, మంచి ఫలితాల సాధన కొరకు కృషి చేయాలని కోరారు. మండలాల్లో బడిబాట కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని కోరారు. శిక్షణా శిబిరాన్ని నిర్వహించిన రిసోర్స్ పర్సన్లను ఈ సందర్భంగా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్సీలు గనె యాదగిరి, ఏదునూరి అశోక్, బోరిగం రాములు, ఎన్నం భాస్కర్, వి సత్యనారాయణ, మేకల సురేష్‌నాయుడు, వెలమల భాస్కర్, సూరం భాస్కర్, మోహన్‌కృష్ణ, ఐఎంఎస్ కోఆర్డినేటర్ ఖాదర్, సిఆర్‌పిలు స్వాతి, సుల్తానా, ఉదయ్, మురళి, రవి, పద్మ, సిఓ భిక్షపతి పాల్గొన్నారు.



## ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల కార్యవర్గం

*కేసముద్రం, మే 24, ప్రభాతవార్త*

మండలానికి చెందిన ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంల నూతన కార్యవర్గ ఎన్నిక శనివారం జరిగింది. అధ్యక్షుడిగా కళ్లెం వీరారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా బానోతు దేవ్‌సింగ్‌లు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హెచ్ఎంల సమస్యల పరిష్కారం కొరకు, హక్కుల పరిరక్షణ కొరకు నూతన కమిటీలను ఏర్పాటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హరినాథ్, ప్రమీల, రత్నశేఖర్, వీరన్న, ఓంజీ, నెహ్రూ పాల్గొన్నారు.

## ఫార్మసీ విభాగ పరిశోధకురాలు సమతకు డాక్టరేట్

*ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :*



కేయూ ఫార్మసీ విభాగ పరిశోధకురాలు ఎ. సమతకు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ ఎ.సమత "ఏ ప్రాస్పెక్టివ్ స్టడీ ఆన్‌రోల్ ఆఫ్ మెట్ఫార్మిన్ అండ్ మయోఅయోనిసిటాల్ ఇన్ మేనేజ్మెంట్ ఆఫ్ పాలిసిస్టిక్ ఒవేరియన్ సింద్రోమ్" అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య జి.సమ్మయ్య పర్యవేక్షణలో పూర్తి చేశారు. డాక్టర్ సమతా ప్రస్తుతం హైదరాబాద్ లోని మేడిటిగో ఇండియా ప్రైవేటు లిమిటెడ్ సంస్థలో ఎడిటర్ రిఫరెన్స్‌గా పనిచేస్తున్నారు. పలువురు బోధనా, బోధనేతర సిబ్బంది, పరిశోధకులు, విద్యార్థులు డాక్టర్ సమత ను అభినందించారు.

## సైనికుల కుటుంబాలకు అకుట్ ఒకరోజు బేసిక్‌పే

*ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :*

ఇటివల జరిగిన ఆపరేషన్ సింధూర్ సమయంలో అత్యున్నత త్యాగం చేసిన సైనికుల కుటుంబాలకు సంఘీభావాన్ని తెలియచేస్తూ వారి సహాయార్థం కాకతీయ యూనివర్సిటీ అధ్యాపకుల సంఘం (అకుట్) ఒకరోజు బేసిక్ పే అందించటానికి సిద్దంగా ఉందని, అకుట్ అధ్యక్షులు



ఆచార్య బి.వెంకట్రామరెడ్డి, కార్యదర్శి డాక్టర్ ఎల్.పి.రాజ్‌కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. అకుట్ కార్యవర్గ నిర్ణయం మేరకు దీనికి సంబందించిన లెటర్‌ను వైస్ ఛాన్సలర్ ఆచార్య కే.ప్రతాప్‌రెడ్డి సమక్షంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం కు అందించినట్టు వారు తెలిపారు. మే నెల జీతంలో సేకరించిన రూ.3లక్షల 14వేలు ఈ మొత్తన్ని హైదరాబాద్, సైనిక వెల్ఫేర్ డైరెక్టర్‌కు అందించనున్నట్టు వెల్లడించారు. ---

## జూలై 7న కేయూ 23వ స్నాతకోత్సవం

*ఎడ్యుకేషన్ కేయూ, మే 24 ప్రభాతవార్త :*

కాకతీయ విశ్వవిద్యాలయ 23వ స్నాతకోత్సవం జూలై 7 (సోమవారం) నిర్వహిస్తున్నట్టు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య కట్ల రాజేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 2016, 2017, 2018, 2019, 2020, 2021 సంవత్సరాలలో గోల్డ్ మెడల్స్ సాధించిన 564మంది అభ్యర్థులకు, 2020, జనవరి 1నుంచి 2025, మే 31వరకు పీహెచ్‌డీ అవార్డు పొందిన 573మంది అభ్యర్థులకు డిగ్రీలు ప్రధానం చేయనున్నట్లు విశ్వవిద్యాలయ పరిక్షల నియంత్రణ అధికారి ఆచార్య రాజేందర్ కట్ల ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పీహెచ్‌డీ అభ్యర్థులు రూ.1000 రిజిస్ట్రేషన్ ఫీజుతో ఆన్లైన్‌లో నమోదు చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు.

## విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషిచేయాలి

*బచ్చన్నపేట, మే 24 ప్రభాతవార్త :*

విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి ఐ.వెంకటరెడ్డి అన్నారు. ఐదు రోజుల శిక్షణలో నేర్చుకున్న అంశాలను పాఠశాలల్లో తరగతి గదిలో అమలుపరిచి విద్యార్థుల విద్యాభివృద్ధికి కృషి చేయాలని మండల విద్యాధికారి వెంకటరెడ్డి ఉద్బోదించారు. మండలకేంద్రంలోని ఆదర్శ పాఠశాల ఐదు రోజులపాటు జరిగిన ఉపాధ్యాయుల శిక్షణ తరగతుల ముగింపు కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ శిక్షణలో అనేక అంశాలను నేర్చుకున్నామని, వాటి ద్వారా బోధన సులభతరం కావడమే కాకుండా విద్యార్థులకు తొందరగా అర్థమయ్యే అవకాశం ఉన్నందున ఉపాధ్యాయులు తరగతి గదిలో శిక్షణను అన్వయించి ఉత్తమ ఫలితాలను సాధించాలని ఆయన కోరారు.



# గూడూరు వార్త

గూడూరు, కొత్తగూడ, గంగారం, కేసముద్రం

## విత్తన, ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు

*కొత్తగూడ మే 24 ప్రభాతవార్త*

విత్తన, ఎరువుల డీలర్లకు సహాయ వ్యవసాయ సంచాలకులు, మహబూబాబాద్ జిల్లా అజ్మీర శ్రీనివాస్ ఆధ్వర్యంలో కొత్తగూడ మరియు గంగారం మండలలోని విత్తన, ఎరువుల డీలర్లకు అవగాహన సదస్సు ను



మండల కేంద్రంలోని రైతు వేదికలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ సహాయసంచాలకులు మాట్లాడుతూ తప్పనిసరిగ విత్తన చట్టాలు మరియు నిబంధనలపై విత్తన వ్యాపారులకు అవగాహన కల్పించకం ఉలిగిందన్నారు. 1966 విత్తన చట్టం ఆకారం అభీకృత లైసెన్సు తపుని సరిగ కలిగి ఉండాలన్నారు. బిల్ ఒమ్స్, సాప్ రిజిస్టర్స్ విధిగా ప్రతిరోజు అప్ డేట్ చేయాలని సూచించారు. స్టాక్ బోర్డు పట్టిక ప్రతిరోజు అప్డేట్ చేయాలన్నారు. అమ్మిన ప్రతి రైతుకు విధిగ బిల్ ఇవ్వాలి. ప్రతి నెల 5 వ తేది లోపు విత్తన క్రయ విక్రయాలను సంబంధిత వ్యవసాయ మండల అధికారికి సమర్పించాలన్నారు. పైన తెలిపిన విధంగా డీలర్లు పాటించినట్లయితే చట్ట ప్రకారం తగు కఠిన చర్యలు తీసుకుంటామని వెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి జక్కుల ఉదయ్, గంగారం వ్యవసాయ అధికారి వేణు, తహసిల్దార్రాజు, ఎస్సై కుశ కుమార్ , కొత్తగూడ గంగారం వ్యవసాయ విస్తీకరణ అధికారులు, డీలర్లు పాల్గొన్నారు.

## సర్కార్ బడుల్లోనే నాణ్యమైన విద్య

*కొత్తగూడ మే 24 ప్రభాతవార్త*

గత ఐదు రోజులుగా కె జి బి వి(పోలారం) పాఠశాలలో జరుగుతున్న కొత్తగూడ, గంగారం మండలం లోని ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం శనివారం ముగిసింది. ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణా శిబిరం నిర్వాహకులు కొత్తగూడ ఎం ఈ ఓ గుమ్మడి లక్ష్మీ ్మ నారాయణ మాట్లాడుతూ బడులు తెరిచే నాటికి పిల్లల నమోదు శాతం పెంచాలని సూచించారు. నాణ్యమైన విద్య అందించడంలో భాగంగా.... పిల్లల్లో నైపుణ్యాలు సాధించడంతో పాటు తల్లిదండ్రుల్లో భరోసా నింపాలని సూచించారు. అలాగే రిసోర్స్ పర్సన్స్ భోధించిన అంశాలను ఉపాధ్యాయులు పాఠశాలల్లో పటిష్టంగా అమలు చేయాలని, గంగారం ఎం ఈ వో ఆరోజు రమాదేవి తెలిపారు. ప్రత్యేక ఆహ్వానితులుగా పాల్గొన్న కొత్తగూడ ఎస్సై కుశ కుమార్ పిల్లలకు ప్రాథమిక స్థాయి నుంచే సైబర్ నేరాలపై అవగాహన కల్పించి సోషల్ మీడియాకు వారిని దూరంగా ఉంచాలని కొత్తగూడ ఎస్సై కుశకుమార్ తెలిపారు. అనంతరం రిసోర్స్ పర్సన్స్ బత్తుల శ్రీనివాస్, సువర్ణపాక కృష్ణ, సంపత్ రావు, అరుణ, రామ చందర్, లక్షీ ్మ, రాము, వేణు, ఆది నారాయణ, సంపత్ కుమార్, సౌజన్య, స్రవంతి, హిమబిందు లను సన్మానించారు. కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు మల్లెల సాంబయ్య, ఆనందరావు, కన్నయ్య, చంద్రయ్య, శ్రీనివాసరావు, ఉపాధ్యాయులు, సి ఆర్పీలు పాల్గొన్నారు.



# రైతుల మెడపై క(ల్తీ)త్తి

### నకిలీ పత్తి విత్తనాలపై కొరవడిన నిఘా

### ఆంధ్రా, మహారాష్ట్ర నుంచి యథేచ్ఛగా రవాణా

*(పరకాల ప్రభాత వార్త)*

తొలకరి వానలు రాకముందే నకిలీ విత్తనాల బెడద మొదలైంది. సరిహద్దు రాష్ట్రాల నుంచి నకిలీలతో వ్యాపారులు వచ్చేస్తున్నారు. గ్రామాల్లో రైతులను మోసగించి వ్యాపారులు విక్రయాలు సాగిస్తున్నారు. ఏదో ఒక బ్రాండ్ పేరట నకిలీలు రైతులకు అంటగడుతున్నారు. నకిలీ విత్తనాల విక్రేతలపై పీడీ యాక్ట్ ప్రయోగి స్తామని పోలీసు అధికారులు చెబుతున్నా, ఆచరణలో సాధ్యం కావడం లేదు. అందువల్ల రైతులూ అప్రమత్తంగా ఉండండని, వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.వానాకాలం సీజన్ మొదలైంది. రైతులు విత్తనాల సేకరణలో నిమగ్నమయ్యారు ప్రభుత్వం విత్తనాలను విక్రయించడం లేదు. దీంతో రైతులకు పేరొందిన కంపెనీల విత్తనాలను తక్కువ ధరకే ఇస్తామని నమ్మిస్తూ వ్యాపారులు గ్రామాలలోకి వచ్చి నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. పరకాల డివిజన్ లో ఈ నకిలీ విత్తనాల దందా జోరుగా సాగుతోంది. జన్నింగు మిల్లుల నుంచి తెచ్చిన పత్తి గింజలు మార్కెట్లలో కొన్న మొక్కజొన్నలు, మిరప గింజలు సాధారణ పద్ధతుల్లో సేకరించిన విత్తనాలకు విత్తన శుద్ధి మందులను పట్టించి అందమైన కవర్లు, డబ్బాల్లో నింపి ప్రముఖ కంపెనీల పేరిట, కొత్త కంపెనీ విత్తనాలు అని రైతులకు అంటగడుతు న్నారు. అసలైన విత్తనాల డబ్బాలపై, బస్తాలపై పూర్తి వివరాలు లేబుల్ రూపంలో ఉండాలి. బ్యాచ్ నెంబర్ ఉండాలి. కానీ నకిలీ విత్తనాలకు ఏమీ ఉండవు. కొందరు ఏజెంట్లను పెట్టుకొని అక్రమంగా అమ్మకాలు సాగిస్తున్నారు. తక్కువ ధర అధిక దిగుబడి, త్వరగా పంట చేతికొస్తుందని నమ్మిస్తూ నకిలీ విత్తనాలను అంటగడుతున్నారు. విత్తనాల విక్రయాల సందర్భంగా వాటికి రసీదు ఇవ్వడం లేదు. నకిలీ విత్తనాల దందా కట్టడి చేసేందుకు ప్రభుత్వం దాడులు, తనిఖీలు నిర్వహిస్తున్నా ఆగడం లేదు. దీంతో అమాయక రైతులు నష్టపోతున్నారు. నకిలీ విత్తనాలు మొలకెత్తినా పైరు ఎదగదు. చీడపీడలను తట్టుకోలేదు. విత్తనాలు నాటిన తర్వాత పది రోజుల తర్వాతనే ఇవి నకిలీవి అని గుర్తించ గలుగుతారు. అప్పుడు రైతులు మోస పోయినట్లు గుర్తించినా ఆ విక్రయదారుడు జాడ తెలియదు. ఆంధ్ర ప్రదేశ్, మహారాష్ట్ర, ఛత్తీస్ గఢ్ నుంచి నకిలీ విత్తనాలను అక్రమంగా తరలిస్తున్నారు. సరిహద్దు ప్రాంతాల్లో చెక్ పోస్టుల వద్ద భద్రతను కట్టుదిట్టం చేసినా వ్యాపారులు అనేక విధాలుగా తెలంగాణ రాష్ట్రా నికి నకిలీ విత్తనాలను తీసుకొస్తు న్నారు. ప్రముఖ విత్తన కంపెనీలు పక్కాగా నాణ్యత పరీక్షలు నిర్వహించి తర్వాతే మార్కెట్లోకి విత్తనాలను విడుదల చేస్తాయి అయితే ఈ పరీక్షల్లో విఫలమైన విత్తనాలను కొందరు వ్యాపారులు సేకరించి ఏదో ఒక బ్రాండ్ పేరిట రైతులకు అంటగడుతున్నారు దీని వల్ల రైతులు అప్పుల పాలై ఆత్మ హత్యలు చేసుకునే పరిస్థితి వస్తుంది కనుక సంబంధిత అధికారులు ఈ నకిలీ విత్తనాల బెడద నుంచి కాపాడాలని రైతులు కోరుతు న్నారు.

## మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలి.

*ప్రభాత వార్త (విద్యా విభాగం)హన్మకొండ, మే 24:*

స్థానిక భీమారం స్కిల్ స్టార్క్ ఇంటర్ నేషనల్ స్కూల్లో ఏర్పాటు చేసిన ప్రభుత్వ ఉన్నత పాఠశాలల ఉపాధ్యాయుల శిక్షణ ముగింపు కార్యక్రమానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశ కార్యక్రమంలో ఎంపీ మాట్లాడుతూ ..ఉపాధ్యాయుల చేతుల్లోనే విద్యార్థుల భవిష్యత్ ఉంటుందని. ఉపాధ్యాయుడు నిత్య విద్యార్థి అని, తాను నేర్చుకుంటూ విద్యాబోధన చేసినప్పుడే విద్యార్థులలో గుణాత్మకమైన మార్పు సాధించవచ్చునన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా విద్యార్థులను సిద్ధం చేయాలన్నారు. సమాజ స్థాపనలో విద్యార్థులను ఉత్తమమైన, ఆదర్శనీయమైన విద్యార్థులుగా సిద్ధం చేయాలని సూచించారు విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. ఉపాధ్యాయులు ఉత్తమ విద్యార్థులను తయారు చేయగలుగుతారని, సామర్థ్యాల పెంపుకై నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాన్ని ప్రతి ఉపాధ్యా యుడు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న శిక్షణ కార్యక్రమాలు, నూతన విషయాలను తెలియజేస్తాయని, ప్రతి ఉపాధ్యాయుడు శిక్షణలో అందిస్తున్న అంశాలను పాఠశాల స్థాయికి తీసుకెళ్లి విద్యార్థుల్లో ఆశించిన మార్పుల సాధన లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ జేడీ సత్యనారాయణ రెడ్డి హన్మకొండ డి ఈ ఓ వాసంతి, ఎసిపి సైదులు, కోఆర్డినేటర్లు శ్రీనివాస్, సుదర్శన్, డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్, ప్రిన్సిపల్స్, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.




# నిలువు దోపిడిపై నెగ్గు తేల్చాలి

### అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ ఏఐకేఎఫ్ డిమాండ్

*ములుగు, మే 24, ప్రభాతవార్త :*

2024 25 సంవత్సరంలో ములుగు జిల్లాలో పత్తి పండించిన రైతులను సిసిఐ కొనుగోలు కేంద్రాల్లో మద్దతు ధర రాకుండా ఎం.ఎస్.పి రేటు ..7400 నుండి 7500 వరకు కేంద్ర జౌళి శాఖ సీసీఐ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసింది ములుగు జిల్లాలో జిన్నింగ్ మిల్లులు వద్ద కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసిన సిసిఐ రైతులను నిలువు దోపిడీ చేసిందనీ, ఈ అక్రమాలపై విజిలెన్స్ అధికారులు విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని అఖిల భారత కిసాన్ ఫెడరేషన్ రాష్ట్ర కోశాధికారి గుండె చంద్రయ్య డిమాండ్ చేశారు. నేరుగా రైతులు పత్తి తీసుకువస్తే అనేక కొర్రీలు పెట్టి తేమశాతం ఎక్కువ ఉన్నదని క్వాలిటీ లేదని ఇబ్బందులు పెట్టి ఖరీదు చేయకుండా వారు తీసుకొచ్చినటువంటి బండ్లను వెహికల్స్ ను రోజుల తరబడి అన్లోడ్ కాకుండా ఇబ్బందులకు గురి చేశారని, ఇబ్బందులను తట్టుకోలేక రైతులు సీసీఐ కొనుగోలు కేంద్రాల వద్దకు రైతులు అమ్ముకోవడానికి ఇబ్బంది పడి పత్తిని అమ్ముకోలేకపోయారని ఆయన అన్నారు. మధ్య దళారీలైన గ్రామాల్లో ప్రైవేటు వ్యాపారులను ప్రోత్సహించి మిల్లు యజమానులు వ్యవసాయ శాఖ అధికారులు సీసీఐ అధికారుల కుమ్మక్కై దళారులు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ఇంటి వద్దనే 6000 కింటాకు 6200 కింటాకు రెండు కిలోల కటింగ్ తో పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారనీ ఆయన ఆరోపించారు. దళారులు తెచ్చిన ప్రత్తిని సీసీఐ అధికారులు ఎటువంటి కొర్రీలు పెట్టకుండా కొనుగోలు చేశారని, దీనికి ప్రతిఫలంగా ఎమ్మెస్పీ ధర 74 నుంచి 7500 కు రేటు పెట్టి సీసీ అధికారులు కొనుగోలు చేశారని ఆయన తెలిపారు. కమిషన్లకు ఆశపడి సీసీఐ అధికారులు వ్యవసాయ శాఖ అధికారులు కౌలు రైతుల పేరుతో పత్తిఅమ్ముకునే విధంగా అనుమతి పత్రాలను జారీ చేసిన వ్యవసాయక అధికారులు జిన్నింగు మిల్లు వ్యవసాయ శాఖ సీసీఐ ప్రైవేటు వ్యాపారులు కుమ్మక్కై పెద్ద ఎత్తున రైతులను దోచుకున్నారనీ ఆయన పేర్కొన్నారు.ఆరుగాలం కష్టపడి ఎండనకా వాననకా చీడపీడల బెడద నుండి కూలి రేట్ల బాధ నుండి అనేక ఖర్చులను పెట్టి సేద్యం ఖర్చులు విపరీతంగా పెరిగి కష్టపడ్డ రైతుకు మార్కెట్లో అమ్ముకునేటప్పుడు ఈ విధంగా దోపిడి జరిగినందుకు పత్తి రైతు నిలువు దోపిడీ గురైనారు. వ్యవసాయం చేయలేక చేసిన అప్పులు తీర్చలేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారనీ, కొంతమంది రైతులు పట్టణాలకు వెళ్లి కూలి పనులు చేసుకుంటున్నారనీ ఆయన ఆవేదన చెందారు.



## సరస్వతి పుష్కరాలలో భాగంగా 10వ రోజు ఘనంగా జరిగిన సరస్వతి నవరత్న మాలా హారతి...

### ఆధ్యాత్మిక శోభను సంతరించుకున్న హారతి కార్యక్రమం

### కన్నుల పండుగగా వీక్షించిన పుష్కర భక్తులు..

### ప్రత్యేక అతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

*కాళేశ్వరం, మే 24, ప్రభాతవా*



స్తరస్వతీ పుష్కరాలలో భాగంగా శనివారం సాయంత్రం సరస్వతి పుష్కరాల 10వ రోజును పురస్కరించుకొని, సరస్వతి ఘాట్ వద్ద నిర్వహించిన సరస్వతి నవరత్న మాలా హారతి కార్యక్రమం భక్తిశ్రద్ధల మధ్య అత్యంత అద్భుతంగా నిర్వహించబడింది. ఈ హారతిని కాశీ పూజారులు సంప్రదాయబద్ధంగా నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రత్యేక అతిథిగా పాల్గొన్నారు.సుమారు 45 నిమిషాల పాటు జరిగిన ఈ హారతి కార్యక్రమం పూర్తిగా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హారతి దీపాల వెలుగులు, పూజారుల శంఖారావం ఘాట్ పరిసరాలను మారు మ్రోగించాయి. సరిగ్గా సాయంత్రం 7.30 గంటల నుంచి ప్రారంభమైన హారతి కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు హాజరై సరస్వతీ దేవి నవరత్న మాలా హారతిని కన్నుల పండువగా వీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ సరస్వతి పుష్కరాలు గత 9 రోజుల నుండి భక్తిశ్రద్ధలతో జరుగుతున్నాయని, భక్తులు యంత్రాంగం సలహాలు, సూచనలు పాటిస్తూ సహకరిస్తున్నారని తెలిపారు. అధికారులు, సిబ్బంది అందరూ ఎంతో కృషి చేస్తున్నారని, ఈ విధమైన కార్యక్రమాలు ప్రజల్ని ఆధ్యాత్మికంగా ముందుకు నడిపించడంలో కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో శాసన మండలి సభ్యులు అద్దంకి దయాకర్ తదితరులు పాల్గొన్నారు.



## బల్దియా 15వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 15వ డివిజన్లో జనరల్ నిధులు రూ.99.80 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న ఏక శిలా జంక్షన్



అభివృద్ధి పనులు మరియు రూ.98 లక్షల అంచనా వ్యయం తో చేపట్టనున్న అంబేద్కర్ జంక్షన్ అభివృద్ధి పనుల తో పాటు 15 వ ఆర్థిక సంఘం నిధులు రూ.80 లక్షల అంచనా వ్యయం తో అంబేద్కర్ విగ్రహం నుండి రెడ్డి పాలెం క్రాస్ రోడ్ వరకు చేపట్టనున్న ఇరువైపుల .స్ట్రాం వాటర్ డ్రైన్ !! అంతర్గత డ్రైన్ ల నిర్మాణానికి స్థానిక పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి తో కలిసి శంకుస్థాపన చేసిన నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి, మున్సిపల్ కమిషనర్ డా,అశ్విని తానాజీ వాకడే కార్పొరేటర్ ఆకుల మనోహర్ ఇంజనీరింగ్ అధికారులు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.